

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 01, జూన్ 2024 16 పేజీలు


# పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన పనులు పూర్తి చేయాలి




9 పేజీలో

- ప్రణాళికబద్ధంగా బడిబాట కార్యక్రమం నిర్వహించాలి
- బడిలో ఉండాల్సిన పిల్లలెవరు బడి బయట ఉండొద్దు
- డ్రాపవుట్స్ లేకుండా చూడాలి
- ప్రతి పాఠశాలకు మైక్రో ప్రణాళిక ఉండాలి
- చాలా ప్రాధాన్యత గల పనులను పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలి
- ఉత్తమ మండలం ఎంపిక చేసి ఆగస్టు 15న ప్రశంసా పత్రంతో పాటు నగదు ప్రోత్సాహకాలు అందిస్తాం

గ్రామ స్థాయిలో విలేజ్ ఎడ్యూకేషన్ రిజిస్టర్ పక్కాగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

2 లో..

# 'బ్లాక్' మార్కెట్ దందా



- విత్తనాల కోసం పడిగాపులు
- జిల్లాలో కృతిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు
- రైతు కోరిన ప్యాకెట్‌కు అదనంగా వసూలు లేదంటే పది ఇతర ప్యాకెట్లు కొంటే ఒక డిమాండ్ కంపెనీ ప్యాకెట్ విక్రయం
- 'సీడ్స్' సమకూర్చుకునేందుకు అన్నదాతల పాట్లు
- డిమాండ్‌కి తగిన విత్తనాలు లేవని ఆందోళన
- తనిఖీలు నామమాత్రమే.. ఏటా రైతన్నకు శఠగోపం
- అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో ఈ దుస్థితి

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

వానకాలం సీజన్ రాకముందే రైతులకు కష్టాలు మొదలయ్యాయి. సాగుకు విత్తనాలు సమకూర్చుకునేందుకు రైతన్న కుస్తీ పడుతున్నారు. రైతులకు అవసరమైన విత్తనాల కోసం దుకాణాల ఎదుట క్యూలైన్లో నిల్చొని పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొంది. రైతుల అవసరాన్ని ఆసరగా చేసుకుని కొందరు వ్యాపారులు 'బ్లాక్' దందాకు పాల్ప డుతున్నారు. అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తున్నారు. కొన్ని చోట్ల డిమాండ్‌కు తగిన విత్తనాలు అందు బాటులో ఉండడం లేదు. ఇంత జరుగుతున్న



# నర్సంపేటలో మంచినీటి దందా

8 లో..





విచ్చలవిడిగా నిలుస్తున్న వాటర్ ప్లాంట్లు

పట్టించుకోని అధికారులు

*నర్సంపేట, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణంలో మంచినీటి దందా విపరీతంగా కొనసాగుతుంది. పట్టణ ప్రజలతో పాటు నిత్యం చుట్టు పక్కల గ్రామాల వారు పట్టణానికి వచ్చి దాహం వేయడంతో మంచినీటిని కొనుగోలు చేసి త్రాగుతుంటారు. ప్రతి సంవత్సరం వేసవికాలం వచ్చిందంటే మంచినీటి కొరతను ఆసరా చేసుకొని ప్రైవేటు వాటర్‌ప్లాంట్ యజమానులు మంచినీటి దందాను జోరుగా కొనసాగిస్తుంటారు. పట్టణానికి ప్రతి రోజు సరఫరా అయ్యే నీరు కలుషితం కావడంతో పట్టణ ప్రజలంతా వాటర్ ప్లాంట్ల వద్దకు పోయి క్యాన్ల ద్వారా రోజు మంచినీటిని తెచ్చుకుంటున్నారు. పట్టణ ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని పట్టణానికి చెందిన కొంత మంది విచ్చలవిడిగా ఎలాంటి అనుమతులు లేకుండానే

9పేజీలో

# భగ్గుమన్న భానుడు



వేడి, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి

47 డిగ్రీల పైగానే ఎండలు

*పరకాల-ప్రభాతవార్త:*

రోహిణి కార్తెలో రోలు రోళ్ళు పగులుతాయన్న నానోడి ఉంది. అందులో భాగంగానే రోహిణి కార్తె ప్రారంభమైన తొలి నాళ్లలో వాతావరణం కొంతమేర చల్లగా ఉన్నా..ప్రస్తుతం మాత్రం ప్రచండ భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5



2 లో..

# వరంగల్ రెస్టారెంట్లలో ఆహారం తింటే వాంతులే

- రెస్టారెంట్‌ల నిర్వాకం, అధికారుల తనిఖీల్లో బట్టబయలు
- బూజు పట్టిన చికెన్, ఫంగస్ సోకిన కూరగాయలు వాడకం
- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- హన్మకొండలోని పలు హోటళ్ళల్లో ఫుడ్ సేఫ్టీ అధికారుల విస్తృత దాడులు
- ప్రజలు విస్తు పోయే నిజాలు

*వరంగల్‌క్రైం, ప్రభాతవార్త :*

వరంగల్ రెస్టారెంట్లులో ఆహారం తింటే వాంతులేనని, ఫుడ్ పాయిజనింగ్ పక్కా అని పలువురు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పైకి మాత్రం అందమైన రెస్టారెంట్లు, ఘనమైన అలంకరణలు ఘుమఘుమలాడే వంటకాలు భోజన ప్రియులను ఆకర్షించే అనేక కొత్త వంటకాలతో ఆకర్షించే ఆఫర్లతో కిటకిటలాడుతున్న రెస్టారెట్లలో కడుపారా తిందాం అనుకుంటే ఖచ్చితంగా ఆసుపత్రుల పాలు అవ్వాల్సిందే. వేలకు వేలు బిల్లు కట్టాల్సిందే. శుక్రవారం వరంగల్ లోని పలు హోటళ్ళపై ఫుడ్ సేఫ్టీ అధి కారులు ఆకస్మిక తనిఖీలు చేయగా అనేక విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. హనుమకొండ



# 'బ్లాక్' మార్కెట్ దందా

మొదటి పేజి తరువాయి :

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :

నియంత్రించాల్సిన వ్యవసాయ అధికారులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తనిఖీలు నామ మాత్రమే చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో అన్నదాతలు విత్తనాల కోసం అవస్థలు పడుతున్నారు.

**నకిలీ విత్తనాల బెడద..**

జిల్లాలోని పలు వ్యాపారులు నకిలీ విత్తనాల విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారు. అలాగే పత్తి విత్తనాల కృతిమ కొరతను సృష్టించి సొమ్ము చేసుకుంటున్నారు. కాగా, గత ఏడాది పత్తికి మంచి ధర లభించడం, చివరి వరకు మద్దతు ధర ఉండడటంతో రైతులు ఈ ఏడాది పత్తి సాగుపై ఆసక్తి చూపేందుకు ఆస్కారం ఉందని అంటున్నారు. దాదాపు వరంగల్ జిల్లాలో 1,22,358 ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. ఈక్రమంలో జిల్లా 3.60 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు అవసరం ముందని అధికారులు చెబుతున్నారు. ఈ సమయంలో విత్తనాల కొరత ఏర్పడతుందనే భయంతో రైతులు వ్యాపారులను సంప్రదిస్తున్నారు. ఇదే అదనుగా డీలర్లు, వ్యాపారులు డిమాండ్ ఉన్న విత్తనాల కొరత సృష్టిస్తూ నల్లబజారులో గుట్టచప్పుడు కాకుండా విక్రయిస్తున్నారు. ఒక్క ప్యాకెట్ ధర మార్కెట్‌లో సుమారు రూ.862 కాగా, కొందరు బ్రాడింగ్ పేరుతో రైతులకు కల్లబొల్లి కబుర్లు చెప్పి ఒక్కో ప్యాకెట్‌ను రూ.1400 నుంచి రూ.2500 వరకు విక్రయిస్తున్నారు. మార్కెట్‌ల్లో డిమాండ్ ఉన్న బ్రాండ్ విత్తనాలు అందుబాటులో లేవని కృత్తిమ కొరత సృష్టిస్తు న్నారు. బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తున్నారు. లేదంటే పది ఇతర ప్యాకెట్లు కొంటే ఒక డిమాండ్ కంపెనీ ప్యాకెట్ విక్రయిస్తున్నారు. వ్యవసాయశాఖ చూసీచూడనట్లు వ్యవహరిస్తుడడంతోనే ఈ బ్లాక్ మార్కెట్ దందా నడుస్తుందని, వెంటనే ఆ శాఖ అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని రైతులు కోరుతున్నారు. అలాగే డీసీఎంఎస్, వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో విత్తనాలు అందజేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**విత్తన ఎంపికపై అవగాహన లేక**

ఉమ్మడి జిల్లాలో పత్తి రైతులను నకిలీ విత్తనాల బెడద తీవ్రంగా వేధిస్తోంది. అనుమతి లేని బీటీ-3 విత్తనాల ఎంపికపై అవగాహన లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు నకిలీ విత్తనాలు అంటగడుతున్నారు. వానాకాలం సీజన్ ప్రారంభం కానుండగా నకిలీ విత్తనాలకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉంది.

| జిల్లా | సాగు అంచనా (ఎకరాల్లో) | అవరమయ్యే విత్తన సంచులు |
|---|---|---|
| వరంగల్ | 1,22,358 | 2,44,716 |
| హనుమకొండ | 85,000 | 1,70,000 |
| మహబూబాబాద్ | 84,070 | 1,68,140 |
| భూపాలపల్లి | 1,01,500 | 2,03,000 |
| జనగామ | 1,45,000 | 2,90,000 |
| ములుగు | 29,430 | 58,860 |

# వరంగల్లో ఆహారం తింటే వాంతులే

మొదటి పేజి తరువాయి :



నగరంలోని ప్రముఖ హోటలైన శ్రేయ హోటల్, హోటల్ అశోక, నక్కల గుట్టలోని అరణ్య జంగల్ థీమ్ రెస్టారెంట్‌లలో జరిగిన దాడుల్లో అనేక హానికరమైన తిరు పదార్ధాలు బయటపడ్డాయి. ప్రధానంగా బూజుపట్టిన చికెన్, ఇడ్లీ సిండిలో ఈగలు, బొద్దింకలు అనేక రకరకాలైన రసాయనాలతో కూడిన సాస్‌లతో పాటు కృత్రిమ హనికరమైన రంగులతో చికెన్ కబాబ్స్, రకరకాల రసాయలతో ఆహార పదార్ధాల్లో కలిసి అపరిశుభ్ర వాతావరణంలో వంటకాలు తయారు చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నట్లు అధికారులు పసిగట్టారు.

**-నగరంలోని ప్రముఖ హోటల్లో కూడా గలీజ్ తిండి దందా**

హనుమకొండ నగరంలోని ప్రముఖ హోటలైన శ్రేయ హోటల్‌లో



తనిఖీలు చేయగా మరిగించిన నూనె 18 నుంచి 20 శాతం ఉంటే సురక్షితం ఆ స్థాయి దాటితే క్యాన్సర్ కారకానికి ఆజ్యం పోసినట్ల కానీ అధికారులు ఆ నూనెను పరీక్షించగా ఏకంగా 49 శాతం వచ్చినట్లు గుర్తించారు. ఇక అశోక హోటల్‌లో హానికరమైన కృత్రిమ రంగులు కలిపిన ఆహార పదార్ధాలు బయటపడ్డాయి. భారీ రంగు డబ్బాలు మళ్ళీ మళ్ళీ కాచిన పది లీటర్ల నూనె, తేదీలు దాటిన మసాలాలు స్టోర్‌లలో నిలువ ఉంచిన 17 ప్యాకెట్లు న్యూడిల్స్ 28 సోంపు ప్యాకెట్లను అధికారులు సీజ్ చేసి నమూనాలను ప్రయోగశాలకు పంపించారు. నిర్వాహకులకు నోటీసులు పంపించారు. హనుమకొండ నక్కలగుట్టలోని అరణ్యజంగల్ థీమ్ రెస్టారెంట్‌లో ప్రమాదకరమైన ప్లాస్టిక్ కవర్‌లలో మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. తప్పుపట్టిన వంట పాత్రలను వినియోగించడం, బూజుపట్టిన కూరగాయలను గుర్తించారు. 26 కిలోల మాంసపు ఉత్పత్తులను ధ్వంసం చేసి నోటీసులు జారీ చేశారు.

**-పత్తాలేని మున్సిపల్, ప్రజారోగ్య అధికారులు**

వేలాదిమంది వరంగల్ నగరానికి తమ అవసరాల కోసం వచ్చిపోతూ ఆకలి తీర్చుకోవడానికి అనేక రెస్టారెంట్లుపై ఆధారపడతారు. నగరంలోని హోటల్లో ఆహారం సిద్ధం చేసే పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా లేవా



అని తనిఖీలు చేయాల్సిన గ్రేటర్ మున్సిపల్ ప్రజారోగ్య అధికారులు పత్తా లేకుండా పోతున్నారు. ఇక ఈ మధ్యకాలంలో నగరంలోని ప్రధాన వీధుల పక్కనే మొబైల్ వ్యాన్లలో ఉదయం నుండే టిఫిన్‌లతో పాటు భోజనాలు కూడా సిద్ధం చేస్తున్నారు. అయితే వారు తయారు చేసిన వంటకాలపై ప్రధాన వీధుల్లో పోయే వాహనాల పొగతో పాటు దుమ్ము, ధూళీ చూడడం లేదు. నెలనెల వచ్చే కమీషన్‌లపై ఆధారపడుతూ చూసి చూడనట్లు పోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





# కౌలు రైతుల కష్టాలు తీరేదెన్నడు

**-అందని సంక్షేమ పథకాలు, నష్టపరిహారం**

**-పెట్టుబడులకు ప్రైవేట్ వ్యాపారులే దిక్కు**

**-సవతితల్లి ప్రేమే చూపుతున్న ప్రభుత్వం**

**-గంపడాశతో ఎదురుచూస్తున్న కౌలు రైతులు**

మరిపెడ,ప్రభాతవార్త



రైతే రాజు, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ప్రకటించే ప్రభుత్వం కౌలు రైతుల సంక్షేమం పట్ల సవతితల్లి ప్రేమ చూపుతుంది. వ్యవసాయ రంగంలో కుటుంబ సభ్యులందరు ఆరుగాలం కష్టించే కౌలు రైతుల పరిస్థితి దయానియంగా మారింది. ప్రకృతి వైపరిత్యాలతో వ్యవసాయ రంగంలో వస్తున్న సంక్షోభానికి ప్రత్యక్షంగా గురవుతూ చిన్న, సన్నకారు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కౌలు రైతులకు అందని ద్రాక్షలా మిగిలాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులకు మాత్రం ప్రభుత్వం నుండి ఎలాంటి భరోసా లభించకపోవడంతో వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. వారు ఆర్థికంగా నష్టపోయినా ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడి రాయితీలు మాత్రం భూ యజమానులకు దక్కుతున్నాయన్నారు. ప్రతి ఏటా కౌలురైతులు మొండిధైర్యంతో భవిష్యత్తు పట్ల ఆశలు నిలుపుకుంటూ సేద్యానికి పూనుకుంటున్నారు. బడా భూస్వాములు మాత్రం వ్యవసాయానికి దూరంగా ఉంటున్నారు. దీంతో పేద, సన్నకారు రైతులు 90శాతం మంది వడ్డీలకు డబ్బులు తెచ్చి సేద్యం చేస్తున్నారు. ప్రభుత్వం వారికి వ్యవసాయ రుణాలు ఇవ్వాలని బ్యాంకులకు ఆదేశాలు జారి చేసిన బ్యాంకులు మొండిచేయి చూపుతున్నాయి. భూస్వాములకు రైతుబంధు, రైతుభీమా, రుణసదుపాయం కల్పిస్తున్న ప్రభుత్వాలు కౌలు రైతులకు ఎందుకు కల్పించలేకపోతుందని ప్రశ్నిస్తున్నారు. సాధారణ రైతులకు ఇచ్చినట్లుగానే అన్ని సంక్షేమ పథకాలు కౌలు రైతులకు వర్తింపజేయాలని పలువురు కౌలు రైతులు కోరుతున్నారు. ప్రభుత్వ తీరుతో నలుగురికి అన్నం పెట్టే కౌలురైతులు సభ్యసమాజంలో అమమానాల పాలవుతున్నారు. ఒక ఎకరానికి రూ.20వేల పెట్టుబడి పెట్టి, భూస్వామికి రూ.35వేల కౌలు ఇస్తే ఇంకా మిగిలేది ఎముందని వారు వాపోతున్నారు. మండలంలోని తహశీల్దారు కార్యాలయంలో నోడల్ అధికారులను ఏర్పాటు చేసినట్లైతే కౌలురైతుల సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందని పలువురు కౌలు రైతులు అభిప్రాయపడుతున్నారు.

**-కౌలురైతు ఎం.డి అజీజ్:**



భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేయడంతో ఏమి మిగలడంలేదని ప్రభుత్వం స్పందించి కౌలు రైతులను ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు అందజేసి సాధారణ రైతుల మాదిరిగానే కౌలురైతులకు అన్ని సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు.

**-కౌలురైతు అనంతగిరి వెంకన్న:**

నేను గత కొన్ని సంవత్సరాల నుండి భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నానని ఇంత వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందలేదన్నారు. అప్పులు తెచ్చి వ్యవసాయం చేయడంతో వచ్చిన డబ్బులు వడ్డీలు కట్టడానికి కూడా సరిపోవట్లేదన్నారు. ప్రభుత్వం స్పందించి కౌలు రైతులకు కార్డులు అందజేసి అన్ని సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు.



# విత్తన దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

మునగాల ప్రభాతవార్త:

మునగాల మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను అధికారులు ఆకస్మికతనికి నిర్వహించారు. ఈ సందర్భంగా మునగాల మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈవో శిరీష మాట్లాడుతూ.. డీలర్లు నాణ్యమైన విత్తనాలు అందించాలన్నారు. రైతులకు కొనుగోలు బిల్లులు అందించాలన్నారు. విత్తనాల లభ్యత స్టాక్ బోర్డుతో రైతులకు తెలియపరచాలన్నారు. అనంతరం బిల్ బుక్కులు స్టాక్ రిజిస్టర్ విత్తన స్టాక్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏం.అనిల్ కుమార్, తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల సరఫరాలో ప్రభుత్వం విఫలం

**కేసముద్రం, మే 31, ప్రభాతవార్త**

ప్రతి వ్యవసాయ సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అఖిలభారత రైతుకూలి సంఘం కేసముద్రం మండల ప్రతినిధులు ఆరోపించారు. ఈ సీజన్‌లో ప్రభుత్వమే నేరుగా రైతులకు విత్తనాలు, ఎరువులు పంపిణి చేయాలని డిమాండ్ చేసారు. ఈమేరకు శుక్రవారం స్థానిక తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసారు. ప్రభుత్వ పట్టింపు లేని ధోరణి కారణంగా ప్రైవేటు కంపెనీలు, దళారులు నకిలి విత్తనాలను విక్రయిస్తూ రైతులను నష్టాల పాలు చేస్తున్నారని ఆరోపించారు. సరైన దిగుబడులు రాక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అన్ని రకాల పంటలకు సంబంధించి ఈ వానాకాలం సీజన్‌లో రైతులకు విత్తనాలను ప్రభుత్వమే



సరఫరా చేయాలని డిమాండ్ చేసారు. రుణమాఫీ జూన్‌లోనే అమలు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని, దొడ్డురకం ధాన్యానికి కూడా రూ.5 వందల బోనస్ ప్రకటించాలని కూడా ఎఐకెఎంఎస్ తమ వినతిపత్రంలో డిమాండ్ చేసింది.

# ప్రభుత్వం అనుమతించిన విత్తనాలనే విక్రయించాలి

**కేసముద్రం, మే 31, ప్రభాతవవార్త**

విత్తనాల డీలర్లు ప్రభుత్వం అనుమతించిన కంపెనీలకు చెందిన విత్తనాలనే రైతులకు విక్రయించాలని తహసిల్దార్ దామోదర్ కోరారు. మండల టాస్క్‌ఫోర్స్ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం కేసముద్రం రైతువేదిక భవనంలో కేసముద్రం, ఇనుగుర్తి మండలాలకు చెందిన ఎరువులు, విత్తనాల డీలర్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసారు. విత్తనాలు అమ్మేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రైతువారీ రిజిష్టర్లు, స్టాక్ రిజిష్టర్లు నిర్వహించాలని, స్టాక్‌బోర్డులు అందుబాటులో ఉంచాలని కోరారు. రైతులకు ఎలాంటి విత్తనాల కొరత లేకుండా చూడాలన్నారు. అనుమతి లేని పత్తి విత్తనాలను విక్రయించవద్దని ఆదేశించారు. అనుమతి లేని విత్తనాలను విక్రయించే వారి సమాచారాన్ని



టాస్క్‌ఫోర్స్ కమిటీకి తెలుపాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్‌ఐ వంశీధర్, ఎంఎఓ, ఎఇఓలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు, పీడీ యాక్ట్ నమోదు

## -వ్యవసాయ అధికారి రాజ్ కుమార్

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో పెస్టి సిడ్ అండ్ పెస్ట్ సైడ్ విత్తనాల షాపులను శుక్రవారం అధికారులు తనిఖీఉ నిర్వహించారు. యాజమనులతో అధికారులు మాట్లాడుతూ.. నకిలీఈ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయి టాస్క్ ఫోర్స్ టీం ఆధ్వర్యంలో విత్తన డీలర్ షాపులను తనిఖీ చేయడం జరిగిందని వారు అన్నారు... ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.రాజ్‌కుమార్, తహసిల్దార్ జగత్ సింగ్, స్థానిక ఎస్సై రాజ్‌కుమార్ పాల్గొని షాపులను తనిఖీల్లో భాగంగా ఎలాంటి నకిలీ విత్తనాలు లభించలేదని అన్నారు. గడువు దాటిన విత్తనాలు లూజు సంచుల్లో



విత్తనాలు అధిక ధరలకు విత్తనాలను అమ్మినచో కఠిన చర్యలు తీసుకోబడను అని, పిడి యాక్ట్ నమోదు చేస్తామని వారు అన్నారు.

# వృద్ధులకు చీరలు పంపిణీలు

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**



ఎల్కతుర్తి మండలంలోని దామేర గ్రామానికి చెందిన సాతురి వెంకన్న శారద కుటుంబ సభ్యులతో కలిసి వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. దామెర గ్రామానికి చెందిన సతూరి వెంకన్న తల్లి అయిన సాతూరి అయిలమ్మ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా తల్లి ఐలమ్మ వృద్ధులతో కలిసి ఉండేవారని, వారిని ప్రత్యేకంగా కలిసి వారీ ఆరోగ్యం పట్ల తెలుసుకొని వారికి చిరలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాతూరి వెంకన్న, భార్య శారదతో పాటు కుటుంబ సభ్యులు, వృద్ధులు, చేర్చి ఫాస్టర్ మార్క్ మొదలగు వారు పాల్గొనడం శుభతరుణమని అన్నారు.

# విత్తన షాపులపై ఆకస్మిక తనిఖీ

**భీమదేవరపల్లి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని విత్తన షాపులపై వ్యవసాయ అధికారులు ఆకస్మికతనికి చేపట్టారు. శుక్రవారం మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్‌లో మండల వ్యవసాయ అధికారి అబ్బల్ పాషా ఆధ్వర్యంలో విత్తన షాపులపై తనిఖీలో భాగంగా రికార్డ్సు బిల్ బుక్స్ రిజిస్టర్స్ పత్తి, మొక్కజొన్న, వరి విత్తనాల కంపెనీల స్టాక్స్‌ను ఎమ్మార్వో ఆర్.ప్రవీణ్ తనిఖీ చేసిన అనంతరం మాట్లాడుతూ.. విత్తనాలను అధిక ధరలకు అమ్మిన కృత్రిమ కొరత సృష్టించిన లూజ్ విత్తనాలు అమ్మిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ నాయక్, ఏఎస్ఐ సంపతన, ఏఈఓ నాగరాజు, వ్యవసాయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# మండల పరిషత్ ఉద్యోగికి వీడ్కోలు

**కేసముద్రం, మే 31, ప్రభాతవార్త**

పదవీ విరమణ చేసిన మండల పరిషత్ ఉద్యోగి పాశం లక్ష్మయ్యకు ఆ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు లక్ష్మయ్యను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఓలం చంద్రమోహన్, ఎంపిడిఓ బి రవికుమార్, సూపరిండెంట్ ప్రసాదరావు, ఎపిఎం రాజీర్, ఎపిఓ ప్రదీప్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

**గూడూరు, మే 31, ప్రభాతవార్త**

గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన జన్ను ఎల్లమ్మ (55) శుక్రవారం అస్వస్థతకు గురై మృతి చెందింది. కాగా కాంగ్రెస్ కార్యకర్తగా పనిచేసిన ఎల్లమ్మ మృతి పట్ల ఆ పార్టీ నాయకులు పలువురు తమ నివాళులర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో పలువురు ఆ పార్టీ నాయకులు ఎల్లమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వామి వెంట ఆ పార్టీ నాయకులు కన్నెబోయిన వెంకన్న, హెచ్చు శివకృష్ణ, పెసరి శివ, ఒగ్గుల విజయ్ ఉన్నారు. అదేవిధంగా మాజీ ఎంపిపి, గూడూరు మేజర్ పంచాయతి మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో కూడా పలువురు ఎల్లమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల ఖర్చు కొరకు ఆర్థికసాయమందించారు. ఇదిలా ఉండగా వడదెబ్బ కారణంగా అస్వస్థతకు గురై ఎల్లమ్మ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# పొగాకు సేవిస్తే ప్రాణాలకే నష్టం

**భీమదేవరపల్లి ప్రభాతవార్త:**



పొగాకు సేవించడం వల్ల మానవాలికి ప్రాణం జరుగుతుందని వైద్యాధికారులు సూచించారు. శుక్రవారం వంగర ప్రభుత్వ ఆసుపత్రి, పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం ప్రతిజ్ఞ అనంతరం వైద్య అధికారులు రుబీనా మాట్లాడుతూ.. పొగ ఉత్పత్తుల వాడకం వల్ల కలిగే నష్టాలను విద్యార్థి దశ నుండి వివరించాలని, ధూమపానం మనిషి జీవితాన్ని హరించి వేస్తుందని, పొగాకు పీల్చి వదిలినప్పుడు వివిధ రకాల వాయువులు ఆరోగ్యవంతమైన మానవుడు పీల్చినప్పుడు ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో పాటు సంబంధిత వ్యాధులు వచ్చి మనిషి జీవితాన్ని హరించి వేస్తుందని అన్నారు.. పొగాకును గుట్కా ద్వారా సేవించడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు క్యాన్సర్ సంబంధిత వ్యాధులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ రెహమాన్, వంగర ఎస్సై వెంకేటశ్వర్లు, కేఎల్‌ఎం స్వామి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై ప్రైవేట్ స్కూల్స్‌లో యూనిఫామ్, షూస్ అమ్మడం నిషేధం

**హనుమకొండ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:**

ఇకనుండి ప్రైవేట్ స్కూల్స్‌లో యూనిఫామ్స్, షూస్ అమ్మే దందా రద్దయింది. ప్రైవేట్ స్కూల్స్‌లో పేరెంట్స్ చేత వేలాది వేల ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫామ్స్, చివరికి షూస్ కూడా తమ స్కూల్స్‌లోనే తీసుకోవాలనే నిబంధనతో పేరెంట్స్ జేబులు గుల్లయ్యేది. కానీ ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుండి ప్రైవేట్ పాఠశాలల్లో యూనిఫామ్స్ కానీ షూస్ కానీ అమ్మొద్దని తెలంగాణ విద్యాశాఖ శుక్రవారం జీవో జారీ చేసింది. అయితే స్టేషనరీ పుస్తకాలు వంటివి నోలాస్ నో ప్రాఫిట్ పద్ధతి మీద అమ్ముకోచ్చని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# సింగరేణిలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

## జీఎం బీఆర్.దీక్షితులు

**కొత్తగూడెం కలెక్టరేట్, మే31 - ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను సింగరేణి వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు జీఎం (సెక్యూరిటీ, పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ బీఆర్.దీక్షితులు తెలిపారు. శుక్రవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో హెచ్ఆర్‌డీ కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లపై నిర్వహించిన విలేకర్ల సమావేశంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈ సమావేశంలో జీఎం మాట్లాడుతు జూన్ 2న రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోల్‌బెల్ట్‌లోని అన్ని ఏరియాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో సింగరేణి ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్న వేడుకలకు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉదయం 8గంటలకు జాతీయజండాను ఆవిష్కరించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలదండను వేస్తారన్నారు. అనంతరం ప్రకాశం మైదానం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు తెలంగాణ రన్ నిర్వహించి అమరవీరుల స్తూపానికి నివాళ్లు అర్పిస్తారన్నారు. సాయంత్రం 6గంటలకు నుంచి ప్రకాశం మైదానం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించి తెలంగాణ అమరులకు నివాళ్లు అర్పిస్తారని, సాయంత్రం 7గంటల నుంచి ప్రకాశం మైదానంలో సాంస్కృతిక వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ప్రముఖ సినీ గాయకులు మాళవిక, పవన్‌కల్యాణ్ బృందం ఆధ్వర్యంలో సినీ మ్యూజికల్ నైట్, జబర్దస్త్ ఫేమ్ రామ్‌ప్రసాద్, శాంతిస్వరూప్ బృందం హాస్యవల్లరి, మిమిక్రి కళాకారుడు రవి ప్రదర్శన, ఢీ డ్యాన్స్‌ప్రోగ్రాం ఫేమ్ రాజు బృందం నృత్యప్రదర్శనలు, రామ్ ఆఖిల్ ఇంద్రజాల ప్రదర్శనలు, శాస్త్రీయ నృత్య కళాకారిణి సీతాప్రసాద్ బృందం నృత్య ప్రదర్శన, యాంకర్ దీప్తి పాల్గొంటున్నట్లు తెలిపారు. పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు కార్యక్రమాలను వీక్షించి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, డీవైపీఎం సుశీల్, సీనియర్ పీవో టి.శ్రీనివాసరావు, జీకే కిరణ్‌కుమార్, వెల్ఫేర్ పీఏ కె.వరప్రసాద్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, మే 31 - ప్రభాతవార్త:**

పోలీస్‌శాఖలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై రామకృష్ణ, ఏఎస్సై సదయ్య, హెడ్ కానిస్టేబుల్ రామన్నలను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్‌లో ఎస్సైనసగా విధులు నిర్వహిస్తున్న రామకష్ణ, డీసీఆర్‌బీలో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సద్దయ్య, కొత్తగూడెం డీఎస్పీ కార్యాలయంలో రైటర్‌గా పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రామన్నలు తమ సర్వీస్‌ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది. 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ముగ్గురు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వారికి ప్రభుత్వంనుంచి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని అన్నారు. భవిష్యత్తులో ఏవిధమైనా సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ కృష్ణారావు, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, సభ్యులు శ్రీనివాసరావు, జానీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని సదుపాయాలతో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం

## జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, మే 31, ప్రభాతవార్త:**

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలతో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వైద్య విద్యా సంచాలకులు డా.ఎన్.వాణితో కలిసి ప్రభుత్వ వైద్యకళాశాల భవన నిర్మాణంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల శాశ్వత భవనాలకు ఖమ్మం అర్బన్ మండలం, బల్లెపల్లి, రఘునాథపాలెం గ్రామాల్లో సుమారు 43 ఎకరాల స్థలం గుర్తించామన్నారు. భవిష్యత్ తరాలకు అనుగుణంగా ఆదర్శ కళాశాలగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. నిర్మాణ ప్లాన్‌లో కళాశాల భవనాలు, విద్యార్థుల హాస్టల్ భవనాలు, అధ్యాపకుల క్వార్టర్స్ నిర్మాణం, హైవేకు కళాశాల ప్రధాన భవనం పేసింగ్ వుండి విజుబుల్‌గా ఉండేట్లు ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. స్థలం సమస్యలేదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అదనపు వైద్య విద్య సంచాలకులు డా.విమల ధామస్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎల్.కిరణ్‌కుమార్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా.బి.కిరణ్‌కుమార్, ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ శ్యామ్‌ప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్‌గోపాల్, ఖమ్మం అర్బన్ మండల తహశీల్దార్ సిహెచ్.స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాటను విజయవంతం చేయాలి

**కొత్తగూడెం కలెక్టరేట్, మే31 - ప్రభాతవార్త:**



బడి వయస్సు పిల్లలంతా పాఠశాలలో ఉండేలా బడిబాట కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతు జూన్ 3 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత సదుపాయాలను వివరించి విద్యార్థులు అధిక సంఖ్యలో ప్రభుత్వ బడుల్లో చేరేలా అన్ని విభాగాల అధికారులు కృషి చేయాలన్నారు. బడిని మధ్యలోనే మానేసిన పిల్లల తల్లిదండ్రులు, సంరక్షకులతో మాట్లాడి తిరిగి పాఠశాలల్లో చేర్చాలన్నారు. బడిబాట కార్యక్రమంలో విద్యాశాఖ ఉద్యోగులు, మహిళా స్వయం సహాయక సంఘాలు, అంగన్‌వాడి ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, స్థానికులు భాగస్వాయ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఎం.వెంకటేశ్వరాచారి, అదనపు డీఆర్డీవో రవి, ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, వ్యవసాయ శాఖాధికారి బాబురావు, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, బీసీ అభివృద్ధి అధికారి ఇందిరా, మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు, మున్సిపల్ కమిషనర్లు, సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీల్లో మహిళా కానిస్టేబుల్‌కు బంగారు పతకాలు

## - అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, మే 31 - ప్రభాతవార్త:**



ఇటీవల జరిగిన వంద మీటర్లు, 400 మీటర్లు,చ హార్డిల్స్ జంప్ విభాగాల్లో జాతీయ స్థాయిలో జరిగిన పోటీల్లో కొత్తగూడెం త్రీ టౌన్‌లో మహిళా కానిస్టేబుల్ రత్నకుమారి బంగారు పతకాలు సాధించారు. హైదరాబాద్‌లో జరిగిన పాన్ ఇండియా ఓపెన్ మీట్‌లో ఆమె పాల్గొని పతకాలు సాధించడం పోలీస్‌శాఖకు గర్వకారణంగా ఉందని ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆమెను తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, త్రీటౌన్ సీఐ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు

## క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన రిటర్నింగ్ అధికారి వి.పి.గౌతమ్

**ఖమ్మం ప్రభాతవార్త:**



లోక్‌సభ సాధారణ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌తో కలిసి కౌంటింగ్ కేంద్రం వద్ద బందోబస్తుకూ చేపట్టాల్సిన చర్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఏజెంట్లు ప్రవేశ మార్గంపై సూచనలు చేశారు. కేంద్రం ఆవరణలో కేంద్రం లోపల చేపట్టాల్సిన బ్యారికెటింగ్‌పై అధికారులకు నిర్దేశం చేశారు. పార్కింగ్ క్లోక్ రూమ్ ఏర్పాటు గురించి పరిశీలించారు. మెడికల్ శిభిరం, మీడియా పాయింట్ గురించి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు ఫలితాల ప్రకటనకు చర్యల గురించి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కౌంటింగ్ కేంద్రంలోకి కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్ల ప్రవేశం, స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ హాల్‌కి, కౌంటింగ్ పూర్తయిన పిదప ఈవిఎంలను జిల్లా స్ట్రాంగ్‌రూంకు చేరవేతపై అధికారులకు సూచనలు చేశారు. ఆసెంబ్లీ ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాదరావు, ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ శ్యామ్ ప్రసాద్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఏఆర్‌ఎస్సైను ఘనంగా సన్మానించిన పోలీస్ కమిషనర్

**క్రైం ఖమ్మం, మే 31, ప్రభాతవార్త:**



ఉద్యోగ విరమణ పొందిన ఏఆర్‌ఎస్సై యండీ. గౌస్ పాషాను పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్‌శాఖకు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని కొనియాడారు. రిటైర్‌మెంట్ తన వృత్తికే కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధి నిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై మీ కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. శాఖ పరంగా మీకు రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ కామరాజు, పోలీస్ ఆసోసియేషన్ వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, పంతులు, ఏఆర్‌ఎస్‌ఐ సంగయ్య పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలను అరికట్టాలంటూ కలెక్టరేట్ ముందు ధర్నా

**-కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన నాయకులు**

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

వరంగల్ జిల్లాలో ఈ వర్షాకాల సీజన్లో అక్రమ దందాగా కొనసాగుతున్న కల్తీవిత్తనాలను అరికట్టాలని నకిలీ క్రిమిసమహారక ముందులు, ఎరువులు అమ్ముతున్న వ్యాపారులపై చర్య తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ప్రవీణ్యకి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. జిల్లాలో వరంగల్ నగరంతో పాటు నర్సంపేట, వర్ధన్నపేట ప్రాంతాలతో మండల కేంద్రాల్లో



మేజర్ పంచాయతీ గ్రామాల్లో నకిలీ విత్తనాల దందా కొనసాగుతున్నదని పెద్ద కంపెనీల పేరుతో నకిలీ విత్తనాల ప్యాకెట్ల ద్వారా సరఫరా జరుగుతుందని 750 రూపాయలు ఉండే ఒక పత్తి విత్తనాల ప్యాకెట్‌ను 2000 రూపాయల వరకు బ్లాక్‌లో అమ్ముతున్నారని వారన్నారు. గత సంవత్సరం వరంగల్‌లో కూడా కొంత మందిని పోలీసులు అరెస్టు చేశారని ఈ సంవత్సరం కూడా నకిలీ విత్తనాల వ్యాపారం చేసే వారిని గుర్తించి వారిపై చర్య తీసుకోవాలని వారి లైసెన్స్ కూడా రద్దు చేయాలని జిల్లా కలెక్టర్‌ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు, న్యూడెమాక్రసీ జిల్లా నాయకులు ఎలకంటి రాజేందర్, గంగుల దయాకర్, బండి కోటేశ్వర్‌రావు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు జక్కుల తిరుపతి, గట్టి కృష్ణ, ప్రగతిశీల మహిళాసంఘం జిల్లా కార్యదర్శి పూలక్క, పివైఎస్ జిల్లా నాయకులు గంద్రాతి హరిబాబు, వీరన్న, భద్రాజి వాగ్య, మహమూద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




## డయల్ యువర్ డిఎం ప్రోగ్రాంకు విశేష స్పందన

ప్రభాతవార్త- బాలసముద్రం:



టిఆర్ఎస్ఆర్టీసి వరంగల్ వన్ డిపోలో జరిగిన డయల్ యువర్ డిఎం ప్రోగ్రాంకు విశేష స్పందన లభించింది. ఉదయం 11 గంటల నుండి 12గంటల వరకు డిపో మేనేజర్ చాంబర్లో డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించబడింది. డైల్ యువర్ డిఎం ప్రోగ్రాంకి 14 ఫోన్ కాల్స్ వచ్చాయని డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు ప్రభాతవార్తకు తెలియజేశారు. ఫోన్ కాల్స్ చేసిన వారికి డిపో మేనేజర్ వారి సమస్యలను తెలుసుకున్నారు.

## విత్తన విక్రయ దుకాణాలను తనిఖీ చేసిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



జిల్లాలో రైతులకు అవసరమైన మేర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. శుక్రవారం కలెక్టర్ వరంగల్ నగరంలోని దేవి సీడ్స్, గణపతి, పున్నమి సీతారామ తదితర విత్తన విక్రయ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ దుకాణములలో కొనుగోలు అమ్మకాలను సంబంధించిన రిజిస్టర్‌ను, విత్తనాల ప్యాకెట్లను, నిల్వస్టాకును పరిశీలించారు. స్టాకు వివరాలను పెట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మకూడదని మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న విత్తనాలను బ్లాక్ చేసి అధిక ధరకు విక్రయించొద్దని సూచించారు. నాణ్యమైన విత్తనాలను అమ్మాలని,గత సంవత్సరం గడువు తీరిన అలాగే సీల్ లేనివి, ప్రభుత్వ అనుమతులు లేని విత్తనాలను అమ్మకూడదని ఫర్టిలైజర్ దుకాణ యజమానులకు సూచించారు. కొనుగోలు చేసిన విత్తనాలకు రైతులకు తప్పనిసరిగా రశీదు వ్వాలని, కొనుగోలు అమ్మకాలపై స్టాకు రిజిస్టర్ నిర్వహించాలని తెలిపారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాల రశీదును భద్రపరచాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ అధికారి ఉషాదయాల్, ఏడిఏ సురేషన, ఏవోలు విజ్ఞాన్, సారంగం స్థానిక తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయుల కళాతోరణాన్ని విరమించుకుంటేనే మంచిది

**-మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అధికార చిహ్నం నుంచి కాకతీయ కళతోరణాన్ని తొలగించాలని నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వుక్రవారం రోజున హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని కాలేజి సర్కిల్ వేదికగా శాంతియుత నిరసన కార్యక్రమం మానవహారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ కాకతీయ చరిత్రను చెరబోతే సహించబోమని హెచ్చరించారు. కాకతీయ కళాతోరణం రాచరికానికి గుర్తు అన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అజ్ఞానానికి చింతిస్తున్నామని అన్నారు. కాకతీయ కళాతోర్ణం రాచరికానికి కాదు రాజసానికి, సుపరిపాలనకు గుర్తని అన్నారు. ప్రభుత్వం అణాలోచితం నిర్ణయాలపై పోరాతుంటే కేసులు పెడుతున్నారని తెలిపారు. కేసులకు ఆదరం అరెస్టులకు బెదరమని, పోరాట మార్గం వీడమని స్పష్టం చేశారు. ఇది కాంగ్రెస్ నిర్ణయంగా భావించడం లేదని తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకొని వ్యక్తి చరిత్రపై అవగాహన లేని వ్యక్తి, తెలంగాణ ఓరుగల్లు చరిత్రను చెరిపివే యాలని చూస్తున్నాడన్నారు. ఆ దుశ్చర్య తప్పు అని చెప్పే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. తెలంగాణ చరిత్రను రూపు మాపాలని చేస్తున్న కుట్రలను తిప్పి కొడతామని హెచ్చరించారు. మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు బొంగు అశోక్‌యాదవ్, సోదా కిరణ్, రంజిత్‌రావు, సంకు నర్సింగ్, ఇమ్మడి రాజు, లోహిత రాజునాయక్, పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, జనార్ధన్‌గౌడ్, బిఆర్ఎస్‌వి నాయకులు గంద్రకోట రాకేష్ యాదవ్, టార్చ్ సంస్థ ప్రతినిధులు అరవింద్ ఆర్య, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలన్నిటికి త్వరలోనే పరిష్కారం

**-టీఎన్జీవోస్ కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్**

ప్రభాతవార్త- సుబేదారి:

ఉద్యోగుల సమస్యలన్నింటిని ఎన్నికల కోడ్ అనంతరం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని టీఎజ్జీవోస్ కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్నారు. హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఉపాధ్యక్షులు పుల్లూరి మల్లేషం జూనియర్ అసిస్టెంట్ కాకతీయ మెడికల్ కళాశాల పదవి విరమణ సన్మాన సభ టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కేఎంసిలోని ఎన్నారై భవన్లో జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 44 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ ప్రయాణంలో ఎన్నో అనుభవాలను చూశారని పేర్కొంటూ వారి ఉద్యోగ జీవితం మిగతా ఉద్యోగులకు ఆదర్శవంతంగా ఉంటుందని పేర్కొన్నారు.వారు తమ ఉద్యోగ జీవితంలో ఒక చిన్న మచ్చ కూడా లేకుండా ఉద్యోగ జీవితాన్ని గడిపారని పేర్కొన్నారు. ఉద్యోగుల యొక్క సమస్యలన్నీ గౌరవ ముఖ్యమంత్రి దృష్టిలో ఉన్నాయని ఎన్నికల కోడ్ అనంతరం ముఖ్యమంత్రికి కలిసి మరొకసారి సమస్యలను గురించి వారికి విన్నవిస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఉద్యోగుల సమస్యలన్నీ ఎన్నికల కోడ్ అనంతరం తప్పనిసరిగా పరిష్కరిస్తామని అన్నారు. జిల్లా అధ్యక్షులు రాజేందర్ మాట్లాడుతూ మల్లేషం తన యొక్క 44 ఏళ్ల సర్వీస్‌లో దాదాపు 38 ఏళ్లు కాకతీయ మెడికల్ కాలేజిలోనే క్రమశిక్షణతో పనిచేశారని, ఎన్నో అవార్డులు అందుకున్నారని వారికి కాకతీయ మెడికల్ కాలేజ్‌లో ఆత్మీయ అనుబంధం ఉందని వారి నుంచి మిగతా ఉద్యోగులు ఎంతో నేర్చుకున్నారని వారు తమ ఉద్యోగ జీవితాన్ని, వ్యక్తిగత జీవితాన్ని ఎంతో క్రమశిక్షణతో గడిపారని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంతో పాటు టీఎన్‌జీవోస్ సంఘ కార్యకలాపాలకు కూడా తన యొక్క సమయాన్ని వెచ్చించి టీఎన్జీవోస్ యూనియన్ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారని వారి కొరకు యూనియన్ తలుపులు ఎల్లప్పుడు తెరిచే ఉంటాయని వారు తమ యొక్క అనుభవాలను తప్పనిసరిగా టీఎన్జీవోస్‌కు ఇక ముందు కూడా అందించాలని కోరుకున్నారు. వారు ఆయురారోగ్యాలతో అష్టశ్వర్యాలతో సు:ఖ సంతోషాలతో గడపాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. సమావేశం అనంతరం మెడికల్ కళాశాల సిబ్బంది టిఎన్జీవోస్ నాయకులు మల్లేశంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేయస్‌సిఎడి యాదగిరి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్‌కిషన్, కార్యదర్శి వేణుగోపాల్, ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు, హనుమకొండ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసిస్టెంట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శ్యాంసుందర్, కత్తి రమేష్, మోయిస్, లక్ష్మీప్రసాద్, జిల్లా నాయకులు సదానందం, సలీం, రాజమౌళి, రాజేష్, ఖన్నా, సురేష్, రాంప్రసాద్, కలకోట్ల భరత్, అనుప్‌రాజీవ్, మొహబూబ్, పైడి రాజు, ప్రణయ్, నవీన్, శివ, రియాజ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు



## సేవా కార్యక్రమాల్లో పాల్గొనండి

**-వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా**

ప్రభాతవార్త- బాలసముద్రం:



పదవీవిరమణ అనంతరం పోలీస్ అధికారులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని వరంగల్ పోలీస్ కమీషనర్ పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి శుక్రవారం పదవీవిమరణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమీషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పదవీవిరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమీషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని పదవీ విరమణ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఎస్ఐ మునిరుల్లా ఏ.ఎస్‌లు సమ్ములాల్, శ్యామ్‌సుందర్, సమ్మయ్య, హెడ్ కానిస్టేబుల్ యాకుబ్‌రెడ్డిలను వరంగల్ పోలీస్ కమీషర్ చేతుల మీదుగా గనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పోలీస్ శాఖలో పనిచేయడమే కాకుండా క్లిష్ణసమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతియుతమైన వాతావరణం కల్పించడంలో వీరు ప్రధాన కారులకని నేటి తనం పోలీసులకు వీరు స్పూర్తిగా నిలుస్తారని, ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని, పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్య పరిరక్షణకై నిరంతరం వ్యాయామం,యోగా సాధన చేయాలని పోలీస్ కమీషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ శుభంనాగ్, అదనపు డీసీపీలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్, ఏసీపీ అనంతరయ్య, ఆర్ఐలు శ్రీధర్, స్పర్జన్‌రాజ్, చంద్రశేఖర్, ఆర్.ఎస్.ఐ శ్రవణ్‌కుమార్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్‌కుమార్‌తో పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన సిఐ

ప్రభాతవార్త- సుబేదారి:

పట్టణంలోని సుబేదారిలో గల ఫర్టిలైజర్ షాపులను శుక్రవారం వ్యవసాయ అధికారులతో కలిసి సిఐ సత్యనారాయణరెడ్డి తనిఖీలు నిర్వహించి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు, పురుగుల మందులను విక్రయిస్తే అట్టి నిర్వాహకులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. లైసెన్స్ కలిగిన, ప్రభుత్వ నిర్ధేశ నియమ నిబంధనలకు అనుగుణంగా ఉన్న కంపెనీల మందులను రైతులకు అమ్మాలన్నారు. ఎంఆర్‌పి ధరలకు విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## గుణదీప్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



కొత్తగూడెం అర్బన్, మే 31 - ప్రభాతవార్త: ఇరువురి మధ్య జరిగిన ఘర్షణ ఘటనలో మృతి చెందిన గుణదీప్ (21) కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కోరారు. శుక్రవారం కూలీలైన్ బస్తీలోని గుణదీప్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తల్లిదండ్రులకు కడుపుకోత మిగల్చడం బాధకారమని అన్నారు. గుణదీప్ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు.

## కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: తుమ్మల





కొత్తగూడెం, మే 31 - ప్రభాతవార్త: జిల్లాలోని అశ్వారావుపేట మండలంలో ఉన్న అంకమ్మ చెరువు ఫ్లడ్ కెనాల్ పనులను త్వరితగిన పూర్తి చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర వనయవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి



ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని, ఆర్థిక శాఖా మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కలను ఈ మేరకు కోరినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వానాకాలంలో సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, చివరి ఆయకట్టు వరకు రైతుల భూములకు నీరు అందేలా చూడాలని కోరారు. అదే విధంగా చండ్రుగొండ మండలం సీతాయిగూడెం గ్రామంలో ఉన్న వెంగళరాయ ప్రాజెక్టుకు సంబంధించిన 2018లో కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన కట్టను కూడా పునరుద్దరించి నీరు వృధా కాకుండా చూడాలని కోరారు. రూ.33.55 కోట్లతో ప్రతిపాదించిన పనునరుద్ధరణ పనులను త్వరగా మంజూరు చేయాలని మంత్రులను కోరినట్లు మంత్రి తుమ్మల పీఏ మీడియాకు వెల్లడించారు.

## వినోభానగర్‌లో నీటి సమస్యను పరిష్కరించిన అధికారులు



జూలూరుపాడు, మే 31 - ప్రభాతవార్త: మండలంలోని వినోభానగర్ దళితవాడలో నీటి సమస్యను పరిష్కరించాలంటూ గ్రామస్తులు ఖాళీ బిందెలతో రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో అధికారులు వెంటనే స్పందించారు. బోరు, మోటారు పనిచేయకపోవడంతో నూతన మోటార్‌ను ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించారు. ఎంపీవో తులసీరాం పంచాయతీ కార్యదర్శి చరిత్‌రాజు, మిషన్ భగీరథ ఏఈ సురేష్ ఇంటింటికి తిరిగి నీటి సరఫరాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ తిరుమలేష్, డీఈ శివయ్య, ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ




జూలూరుపాడు, మే 31 - ప్రభాతవార్త: మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకుతాగడం ఆరోగ్యానికి హానికరంఅంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ తేజస్విని, హెల్త్ సూపర్‌వైజర్ రత్నకుమార్, సుభద్ర, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాల్లో తనిఖీలు



చండ్రుగొండ, మే 31 - ప్రభాతవార్త: మండల కేంద్రంలోని విత్తన దుకాణాల్లో శుక్రవారం కొత్తగూడెంకు చెందిన టాస్క్‌ఫోర్స్, మండల వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. విత్తనాల కంపెనీలు, మేలైన రకాలను పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్సై రాజ్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి వినయ్ పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో శ్రీదేవి నాయక్

రుద్రంపూర్, మే 31 - ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు శ్రీదేవినాయక్ సేవా కార్యక్రమాల్లో ముందుంటున్నారు. పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి తన సొంత ఖర్చులతో వీల్‌చైర్‌ను అందించి ధాతృత్వాన్ని చాటుకున్నారు. చుంచుపల్లి మండలం ధన్వాద్ పంచాయతీకి చెందిన గట్టు బాబురావుకు పక్షపాతం రావడంతో నడవలేని స్థితిలో ఇబ్బందులు పడుతున్నారు. భార్య ఈశ్వరమ్మ అన్ని తానై ఎంతో కష్టపడి భర్త యోగక్షేమాలు చూసుకుంటోంది. కాంగ్రెస్ నాయకుడు జేమ్స్ సునీల్ ఆదేశానుసారం శ్రీదేవినాయక్ శుక్రవారం రాత్రి ఈ వీల్‌చైర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో జేమ్స్



సునీల్, బైపల్లి శంకర్, బైపల్లి సూరి, పొట్టి శ్రీరాములు, ప్రేంకుమార్, కీర్తి కుమార్, నాగేష్, నందన్, కీర్తి రవీందర్‌లు పాల్గొన్నారు.




## లక్ష్మీదేవిపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



వెంకటాపూర్, మే 31, ప్రభాతవార్త : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదివిన 2004, 2005 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. చదువుకున్న రోజుల్లో జరిగిన సంఘటనలు సిల్లీ విషయాలు, ఫన్నీ జోక్స్‌ను గుర్తు చేసుకొని నవ్వుకున్నారు. అప్పట్లో తమకు చదువు చెప్పిన గురువులను ఆత్మీయ సమ్మేళనానికి అతిథులుగా ఆహ్వానించి విద్యార్థినీ విద్యార్థులు గురువులకు శాలువాలు కప్పి, మెమొంటోలు అందజేసి ఘనంగా సన్మానించి గురువులకు పాదాభివందనం చేశారు. చదువుకునే రోజుల్లో తమకు చదువు చెప్పిన గురువులను, వారి అనుభవాలను గుర్తు చేసి అందరు పంచుకున్నారు. నాడు బోధించిన ఉపాధ్యాయులు తెలుగు, హిందీ, గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం వారికి ఎంతగానో రుణపడి ఉంటామని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంబిరెడ్డి, నరసింహచారి, రాం మోహన్, సంపత్, ఎస్. వీరెందర్, పిఎస్ ఉపాధ్యాయులు రాజేందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలను సన్మానించిన ఉపాధ్యాయులు



వెంకటాపూర్, మే 31, ప్రభాతవార్త : వెంకటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతలు లక్ష్మీదేవిపేట వాస్తవ్యులు కడివెండి వీరావారి జ్యోతి తల్లి గారైన కడవెండి రాజమ్మ జ్ఞాపకార్థం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు బి. అక్షిత, కె. శివకుమార్‌లను నగదు పారితోషికం తో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. రాధిక టీచర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల స్థాయిలో వంద శాతం ఫలితాలు రావడంలో అహర్నిశలు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమ ంలో పాఠశాల ఉపాధ్యాయులు, జనగాం బాబురావు, అంబేద్కర్, మహేష్, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ చీకుర్తి రమేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

చండ్రుగొండ, మే 31 - ప్రభాతవార్త: మండల కేంద్రమైన చండ్రుగొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. పొగాకు వాడమని బంధువులు, స్నేహితులు, ఇతరులు పొగాకు వాడకుండా వారిని సైతం అవగాహన కల్పిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కనకం తనూజ, ప్రవీణ్, సిబ్బంది లక్ష్మీ, రమ్యశ్రీ, ఎండీ ఇమాం, పద్మ, శ్రీనివాస్, జ్యోతి, అక్కులయ్య పాల్గొన్నారు.

# గువ్వలగూడెం వద్ద డిసిఎం వ్యాన్ ఫల్టీ

## -ఒకరు మృతి, మరొకరికి గాయాలు







నేలకొండపల్లి, మే 31 (ప్రభాతవార్త):
గువ్వలగూడెం గ్రామం వద్ద శుక్రవారం ప్రమాదవశాత్తు టాటా డిసిఎం వ్యాన్ రోడ్డు పై నుంచి పల్టీ కొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్రంగా గాయాలైనాయి. రాజమండ్రి నుంచి మిర్యాలగూడెంకు పనసకాయల లోడుతో వెళ్తున్న టాటా డిసిఎం వ్యాన్ గువ్వలగూడెం వద్దకు రాగానే హటాత్తుగా అదుపు తప్పి ఈ ప్రమాదంకు గురైంది. డిసిఎం వ్యాన్‌లో ప్రయాణిస్తున్న మిర్యాలగూడెంకు చెందిన దొండ నాగరాజు, ప్రభాకర్‌లకు తీవ్రంగా గాయాలైనాయి. గాయపడిన వారు ఇరువురిని స్థానికులు 108 అంబులెన్స్ వాహనంలో వైద్యం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించారు. దొండ నాగరాజు పరిస్థితి బాగా విషమించడంతో వెంటనే ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు అంబులెన్స్ వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్య సిబ్బంది చెప్పారు. మృతుడు దొండ నాగరాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించారు. నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# చావే శరణ్యం

## ..- వ్యవసాయ భూములు లాక్కుంటే బతికేదెలాగా..

## సీఆర్‌పీఎఫ్‌కు మరోచోట భూములు ఇవ్వండి

### - బోర్డు పెట్టేందుకు వచ్చిన సీఆర్‌పీఎఫ్- ఆందోళనకు దిగిన రైతులు, ప్రజలు



చుంచుపల్లి/రుద్రంపూర్, - (ప్రభాతవార్త):
వందల సంవత్సరాల క్రితం మా తాతలు, తండ్రులు, తాము, తమ పిల్లలు సాగు చేసుకుంటున్న భూములను లాక్కుంటే తాము బతికేదెట్లాగా అని ఈ భూములను కోల్పోతే జీవనాధారం ఉండదని తమకు చావే శరణ్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని చుంచుపల్లి మండలం రుద్రంపూర్, లక్ష్మీపురం తండా, శ్రీ ఇంక్లైన్, 4 ఇంక్లైన్ వెనుక ప్రాంతాలను ఆనుకొని సుమారు 70 ఎకరాలలో





రైతులు గత అనేక సంవత్సరాలుగా వ్యవసాయాన్ని చేసుకుంటూ సాగిస్తున్నారు. అయితే ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే గతంలో ఈ 70 ఎకరాలను సీఆర్‌పీఎఫ్ బెటాలియన్‌కు అప్పగించారు. అయితే కొన్ని సంవత్సరాలుగా రైతులకు బెటాలియన్ సిబ్బందికి మధ్య వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. రైతులు నిలువరించడం బెటాలియన్ సిబ్బంది అక్కడి నుంచి వెళ్లిపోవడం లాంటి సంఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. రెవెన్యూ, పోలీస్ అధికారులు సైతం సీఆర్‌పీఎఫ్ బెటాలియన్‌కు మొగ్గు చూపుతుండటంతో మరింత జటిలమవుతుంది. శుక్రవారం సైతం రుద్రంపూర్ తండా సమీపంలో బెటాలియన్ సిబ్బంది బోర్డులు పాతేందుకు వచ్చారు. అంటేకాకుండా తండాలోనివాసం ఉంటున్న ప్రజల ఇండ్లను ఆనుకొని హద్దులు సైతం నిర్ధారించడంతో రైతులు, ప్రజలు ఆందోళనకు దిగారు. సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో రైతులు ప్రజల వాగ్వాదానికి దిగడంతో ఉద్రిక్తంగా మారింది. మా జీవనాధారం ఈ వ్యవసాయ భూమిలేనని, ఆ భూములను కూడా ఎలా లాక్కుంటారని ప్రశ్నించారు. గత అనేక సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటున్న భూములను లాక్కొని మా పొట్టకొడతారా అని ప్రశ్నించారు. అధికారులను, రాజకీయ పార్టీల నాయకులు ఒక్కటై ఆగం చేస్తున్నారని రోదిస్తూ గోడును వెల్లబుచ్చుకున్నప్పటికీ బెటాలియన్ సిబ్బంది వారు వచ్చిన పనిని చేసుకొని వెళ్లారు. బోర్డులను పాతడంతో తమకు దిక్కెవరిని విలపించారు రైతులు. నియోజకవర్గ చుట్టుపక్కల ప్రాంతాల్లో అనేక ప్రభుత్వ భూములు ఉన్నాయని ప్రభుత్వ భూములలోలన బెటాలియన్ కానయంపు పెట్టుకోవచ్చు కదా రైతుల భూములను లాక్కొని వాళ్ల పొట్ట మీద ఎందుకు కొడతారని ఇది చూసినా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మరోచోట సీఆర్‌పీఎఫ్ బెటాలియన్‌కు భూములు అప్పగించి ఈ రైతుల భూములను రైతులకే ఉండే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

## ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలి



ఖమ్మం, మే 31, (ప్రభాతవార్త):
ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూ అధికారులతో ధరణి, రిజిస్ట్రేషన్ పెండింగ్‌పై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి ఫిజికల్ ఫైళ్ల ఆన్లైన్ అప్లోడ్ ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. తహశీల్దార్లు ఫిజికల్ ధరణి ఫైళ్లను అప్లోడ్ చేస్తే, ఆర్డీవోల లాగిన్‌కు వస్తాయని, ఆర్డీవోలు పరిశీలించి అదనపు కలెక్టర్‌కు సమర్పించాలని అన్నారు. పెండింగ్ స్లాట్ల పరిష్కారం పూర్తి చేయాలన్నారు. జూన్ 7న జిల్లా కలెక్టర్, దరణి ఫిజికల్ ఫైళ్ల ఆన్‌లైన్, పెండింగ్ రిజిస్ట్రేషన్ స్లాట్లపై సమీక్ష నిర్వహించ నున్నా రని ఆలోగా పెం డింగ్ లేకుం డా చర్య లు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫ రెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

నేలకొండపల్లి, మే 31 (ప్రభాతవార్త):
రామచంద్రాపురం గ్రామంకు చెందిన జడ గోపి (23) శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని గ్రామస్తులు చెప్పారు. మృతుడు గోపికి ఇటీవల వివాహం నిశ్చితార్ధమైనట్లు తెల్సింది. కుటుంబ పరిస్థితుల కారణంగానే సదరు యువకుడు ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటాడని వారు చెప్పారు. ఆత్మహత్యకు పాల్పడిన జడ గోపి మృతదేహంకు నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ నందు వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసారు.



## అనారోగ్యంతో నీరుకొండ వరప్రసాద్ మృతి

మధిరరూరల్, మే 31, (ప్రభాతవార్త):
మధిర మునిసిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నేత నీరుకొండ వరప్రసాద్ శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. వరప్రసాద్ మధిర మాజీ ఎమ్మెల్యే, దివంగత కట్టా వెంకటనర్స య్యకు ప్రధాన అనుచరుడిగా ఉన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన పలు పోరాటాల్లో వరప్రసాద్ చురుగ్గా పాల్గొన్నారు. ఆయన మృతి సీపీఎం పార్టీకి తీరని లోటని పలువురు నాయకులు పేర్కొన్నారు.

## నా తండ్రిది హత్యే



ఎర్రుపాలెం, మే 31, (ప్రభాతవార్త):
ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల వైన్‌షాపు సమీపంలో తన తండ్రి పరిగెల శ్రీనివాసరావు(50)ను ఇరువురు వ్యక్తులు కలిసి హత్య చేసినట్లు పరిగెల ఆంజనేయులు ఎర్రుపాలెం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాలిలా ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం జయంతి గ్రామానికి చెందిన తన తండ్రి శ్రీనివాసరావు ఇంటివద్ద నుంచి బజారుకు వెళ్తున్నానని చెప్పి వెళ్లాడు. అదే గ్రామానికి చెందిన భీమిరెడ్డి నరేందర్‌రెడ్డి, జి.వెంకటరెడ్డితో కలిసి రేమిడిచర్ల వెళ్లి వైన్‌షాపులో మందు తెచ్చుకొని సమీపంలోని వేపచెట్టు కింద గొడవపడ్డారు. ఈ ఘర్షణలో తన తండ్రి శ్రీనివాసరావు కంటి దగ్గర గాయమై మృతిచెందాడు. ఈ విషయం తనకు నరేందర్‌రెడ్డి ఫోన్ చేసి మీనాన్న చనిపోయాడని చెప్పాడు. నేను, గ్రామపెద్దలకు, బంధువులకు విషయం తెలియజేశాను. తన తండ్రిని భీమిరెడ్డి నరేందర్‌రెడ్డి, జి.వెంకటరెడ్డిలు చంపి ఉంటారని అనుమానం ఉందని, తన తండ్రి మృతికి కారణమైన ఇరువురిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆంజనేయులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి

పాల్వంచ క్రైం, మే 31 - (ప్రభాతవార్త):
మండలంలోని జగన్నాథపురం పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. రూ.3400 నగదుతో పాటు గుగులోత్ చందులాల్, మాలోత్ బాబురావులను అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న వారు ధర్మసోతు శ్రీరాం, శివకుమార్, గుగులోత్ కార్తీక్, సతీష్, రఘువర్ధన్‌లు పరారీలో ఉన్నారు. వీరిపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

## హనుమాన్ జయంతి ఆహ్వానం

కార్పొరేషన్, మే 31, (ప్రభాతవార్త):
నగర పాలక సంస్థ పరిధిలోని బోనకల్ రోడ్ (శ్రీరాంనగర్ రోడ్‌నెం9లో గల శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడునని ఆలయ కమిటి ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ శనివారం వైశాఖ బహుళ దశమి పురస్కరించుకొని పురాభాద్రా నక్షత్ర హోమం, సుదర్శనహోమం నిర్వహించబడునని వారు తెలిపారు. కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు. అలాగే ఉదయం 6గంటలకు స్వామివారి పంచామృతాభిషేకములు నిర్వహించబడునని ఆలయ కమిటి తెలిపింది.

# ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నట్లా...లేనట్లా..?

**పరకాల-ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రజా ఆరోగ్య రక్షణను సీరియగా తీసుకుంది.అందులో భాగంగానే ఇటీవల కాలంలో ఆహార పదార్థాల తయారీ, విక్రయాల్లో నాణ్యత ప్రమాణాలను పాటించని సంస్థల, హోటల్ నిర్వాహకుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపడుతూ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న హోటల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంతో పాటు వారిపై చర్యలకు ఉపక్రమిస్తున్నారు.ఓవైపు రాష్ట్ర వ్యాప్తంగా హోటళ్ళపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు కొనసాగుతుంటే పట్టణంలో మాత్రం ఎలాంటి తనిఖీలు జరగడం లేదు.దీంతో అసలు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా..లేరా.. అంటూ పలువురు చర్చించుకుంటున్నారు.డివిజన్ వ్యాప్తంగా వందల సంఖ్యలో హోటల్స్, చిరుతిండ్లకు సంబంధించిన అనేక రకాల స్టాల్స్ ఇబ్బడిముబ్బడిగా నడుస్తున్నాయి.అయితే వాటిల్లో చాలా ఆహార నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుండటమే కాకుండా సంబంధిత నిర్వాహకులు పాడైపోయిన కూరగాయలు, కుళ్లిన మాంసం, గడువు ముగిసిన ఆహార పదార్థాలతో వంటకాలను తయారు చేసి విక్రయిస్తూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారు.కుళ్లిన మాంసం, పాడైపోయిన ఆహార పదార్థాలతో వంటకాలను చేసి గతంలో పట్టుబడిన హోటల్స్ చాలానే ఉన్నాయి.మూడున్నర ఏళ్ల క్రితం జరిగిన తనిఖీలే తప్ప ఇటీవల ఎలాంటి తనిఖీలు జరగలేదు.ఇన్నాళ్లు స్తబ్దంగా ఉన్న అధికారులు కనీసం ప్రభుత్వ ఆదేశాలతోనైనా మేల్కొంటారనుకుంటే కనీసం వారి జాడే కానరావడం లేదు.హోటల్ నిర్వాహకులంతా నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ పరిశుభ్రమైన,రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నారా.. లేదా అధికారులకు సంబంధిత హోటల్ నిర్వాహకులకు ఏమైనా రహస్య ఒప్పందం ఉందా...అందువల్లనే తనిఖీలు జరగడం లేదా అనే ఆరోపణలు విన వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తును వీడి డివిజన్ వ్యాప్తంగా ఉన్న హోటల్‌లో ఆకస్మిక తనిఖీలు జరిపి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నడుస్తున్న హోటళ్ల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడమే కాకుండా వాటి గుర్తింపును రద్దు చేయాలని పలువురు కోరుతున్నారు.

# సేవా భావంతో సేవలను మననం చేసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

సీనియర్, జూనియర్ అనే వ్యత్యాసం లేకుండా కుటుంబ సభ్యులుగా అందరు కల్సిమెలిసి విధులు నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం ఐడిఓసి సమావేశపు హాలులో వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా ప్రజారోగ్య నర్సింగ్ అధికారి వెంకటమ్మ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ వృత్తిగా కాకుండా సేవా భావంతో వెంకటమ్మ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని అన్నారు. 38 సంవత్సరాలు వైద్య శాఖలో సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించారని ఆమే సేవలు ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. సమయం లేని శాఖ ఆరోగ్య శాఖ అని, ఏ సమయంలో నైనా ప్రజలకు ఆరోగ్య సమస్య వస్తే తక్షణమే హాజరు కావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వాళ్ళకి ఆపన్నహస్తం వైద్య ఆరోగ్యశాఖని ఆయన పేర్కొన్నారు. కరోనా సమయంలో లాక్డౌన్ అమలులో ఉంటే ప్రజలు ఇళ్ళలో ఉంటే వైద్య సిబ్బంది మాత్రం సేవలు సేవలందించారని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్నందుకు అభినందించారు. వైద్య ఆరోగ్య శాఖలో గడిచిన కొన్ని సంవత్సరాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని అన్నారు. జిల్లా పారమీటర్లులో చివరి స్థాయి నుండి క్షేత్రస్థాయి సిబ్బంది అంకితభావ విధుల నిర్వహణ వల్ల మంచి స్థానానికి చేరిందని పేర్కొన్నారు. విధులు పట్ల నిబద్ధత అంకిత భావం ఉంటే ప్రజల ఆశీర్వాదం లభిస్తుందని, అది మన కుటుంబానికి ఎంతో పుణ్యం వస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని వెంకటమ్మ పదవీ విరమణ నాటికి కూడా పరిపూర్ణ ఆరోగ్యవంతురాలిగా ఉన్నారని తెలిపారు. భవిష్యత్తులో మీ సేవలు చాలా అవసరమని జిల్లా యంత్రాంగం తరుపున అభినందించారు. ఆమేకు రావాల్సిన అన్ని బెనిఫిట్స్ సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైధ్యాధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్, గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్యాముల్,వైస్ ప్రెసిడెంట్ అవినాష్, ప్రచార కార్యదర్శి శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేటలో మంచినీటి దందా

**మొదటి పేజి తరువాయి :**

వాటర్ ప్లాంట్లను నిర్మించుకుంటున్నారు. పట్టణంలో సుమారు 35 నుంచి 40 ప్రైవేటు వాటర్ ప్లాంట్‌లు ఉన్నాయి. ఈ వాటర్ ప్లాంట్ల ద్వారా పట్టణంలో మంచినీటి దందా జోరుగా కొనసాగుతుంది. కొంత మంది వాటర్ ప్లాంట్ల యజమానులు క్యాన్లలో నీటిని నింపుకొని వాడవాడన తిరుగుతూ క్యాన్లను విక్రయిస్తుండగా మరికొంత మంది ప్లాంట్ల వద్దనే డబ్బులు తీసుకొని క్యాన్లు నింపిస్తుంటారు. ఒక్కో వాటర్ క్యాన్ 20 లీటర్లు ఉండగా ఒక్కో క్యాన్‌కు రూపాయలు పది నుంచి రూ.20వరకు తీసుకుంటున్నారు. కూల్ క్యాన్ల పేరుతో ఒక్కో క్యాన్‌కు రూపాయలు 30 నుంచి 50 వరకు దండుకుంటున్నారు. ఈ లెక్కన చూస్తే పట్టణంలో సుమారు 10 నుంచి 12వేల కుటుంబాలు ఉంటాయి. ఒక్కో కుటుంబంలో సుమారు 4 నుంచి ఆరుగురు సభ్యులు ఉండగా సుమారు రోజుకు ఒక క్యాన్ త్రాగడానికి అవసరం ఉంటుంది. ఈ లెక్కన రోజువారిగా మాములు వాటర్ క్యాన్లు కొనుగోలు చేయాలంటే పట్టణ ప్రజలకు రూపాయలు లక్షా20వేలు ఖర్చు అవుతుంది. సుమారు 40వేల పైగా జనాభ కలిగిన పట్టణానికి మున్సిపాలిటి నుంచి సరఫరా అయ్యే పాఖాల వాగు నీటితో పాటు, మిషన్‌భగీరథ పథకం ద్వారా మంచినీటి సరఫరా అవుతుంది. ఈ నీరంతా కలుషితంగా ఉండటంతో కేవలం స్నానానికి ఇతర అవసరాలకు మాత్రమే ఈ నీటిని వాడుతుంటారు తప్పా త్రాగడానికి ఏ మాత్రం ఉపయోగపడదు. అంతేకాకుండా నర్సంపేట చుట్టు పక్కల గ్రామాలకు చెందిన వారు నిత్యం సుమారు 10వేల మంది పట్టణానికి వచ్చిపోతుంటారు. వేసవికాలం అయినందున అధిక ఉష్ణోగ్రతలు ఉండటంతో వీరు వాటర్ బాటిల్లు కొనుగోలు చేస్తుంటారు. లీటర్ వాటర్ బాటిల్ 20 ఉండగా ఒక్కో వ్యక్తికి పట్టణానికి వస్తే సుమారు 50 వరకు మంచినీరు త్రాగడానికే ఖర్చు అవుతుంది. ఈ లెక్కన ప్రైవేటు కంపెనీలు సరఫరా చేసే వాటర్‌తో పట్టణంలో రోజుకు 5లక్షల వ్యాపారం కొన సాగుతుంది. వేసవికాలం వచ్చిందంటే పట్టణంలో ఎవరికి తెలియకుండానే మంచినీటి వ్యాపారం విపరీతంగా జరుగుతుంటుంది. పట్టణంలో 24 వార్డులు ఉండగా ఏ వార్డుకు పోయినా ప్రైవేటు వాటర్ ప్లాంట్లు దర్శనమిస్తుంటాయి. ఒక వాటర్ ప్లాంటు నిర్మించుకోవాలంటే ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. అంతేగాకుండా బోరు వాటర్‌ను బోరు నుంచి వచ్చే నీటిని శుద్ధి చేసి వాటర్ క్యాన్లు నింపాల్సి ఉంటుంది. కాని కొంత మంది వాటర్ ప్లాంట్ల యజమానులు వారి ఇళ్లలో ఉన్న బావుల నుంచి నీటిని శుద్ధి చేసి క్యాన్ల ద్వారా విక్రయిస్తున్నారు.



ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు వాటర్ ప్లాంట్ నిర్మించాలంటే ఐఎస్ఐ అనుమతి కూడా అవసరం ఉంటుంది. కానీ ఈవేమి లేకుండానే ఇష్టం వచ్చినట్లు ప్లాంటు నిర్మించి నీటి దోపిడి చేస్తున్నారు. కొంత మంది నీటిని శుద్ధి చేయకుండానే విక్రయిస్తున్నారు. ఎప్పటికప్పుడు మినరల్స్ మార్చడం డ్రమ్ములను శుద్ధి చేయాల్సి ఉంటుంది. ఇలాంటివి ఏమి చేయకుండానే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలను అరిస్తున్నారు. ఇదిలా ఉంటే పెద్ద పెద్ద ప్రైవేటు కంపెనీలు, అందమైన బాటిల్లను విక్రయిస్తున్నారు. ప్రైవేటు వాటర్ ప్లాంట్లతో పాటు నీటిని విక్రయించే వారిపట్ల స్థానిక అధికారులు పర్యవేక్షణ చేయాల్సి ఉండగా పట్టణంలో అలాంటిది ఏమి కనిపించడం లేదు. కిరాణం షాపులు, హోటల్లు, బ్రాందిషాపులు, రెస్టారెంట్లు, పాన్‌షాపులు ఇలా ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా నీటి అమ్మకాలు జరుగుతుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. వైద్యాధికారులు, మేదావులు చెప్పిన విధంగా ప్రతి వ్యక్తికి కలుషితమైన నీరు వాడటం వల్లనే అనేక జబ్బులు వస్తున్నాయని అదేవిధంగా మినరల్ వాటర్ త్రాగడం వల్ల అనేక అనార్థాలు ఉన్నాయనే వాదనలు ఉన్నాయి. స్థానికంగా ఉండే పలుశాఖల అధికారులు తనిఖీలు నిర్వహించాల్సి ఉండగా ఎప్పుడు కూడా ఏ ఒక్క వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేసిన దాఖలాలు కనిపించలేదు. ఎవరికి వారు యమునా తీరే అన్న చందంగా వ్యవహరించడం వల్ల పట్టణ ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారు త్రాగే నీటికి డబ్బులు ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా స్థానిక అధికారులు ప్రైవేటు వాటర్ ప్లాంట్లపై పర్యవేక్షణ చేసి ప్రజలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. నర్సంపేట ప్రాంతంలో వేసవికాలం వచ్చిందంటే సుమారు నాలుగు నెలల పాటు రోజుకు రూ.5 నుంచి 10లక్షల వరకు నీటి వ్యాపారం కొనసాగుతుందని చెప్పవచ్చు. ఇప్పటికైనా అధికారులు ప్రైవేటు వాటర్ ప్లాంట్లపై నిఘాపెట్టాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

# నేడు హనుమాన్ జయంతి

**పరకాల, ప్రభాతవార్త**



వైశాఖ బహుళ దశమి పూర్వాభాద్ర నక్షత్రంలో జన్మించిన ఆంజనేయుడు శ్రీరాముడి భక్తుడు. శివ పురాణంలోని రుద్రసంహితలో చెప్పినట్లుగా శివాంశా సంభూతుడైన ఆంజనేయుడు విష్ణుస్వరూపుడైన శ్రీరాముడిని కొలుస్తూ బుద్ధి,పరాక్రమాలు గల వ్యక్తిగా రామా యణంలో దర్శనమిస్తాడు.భగవంతుని కంటే భక్తుడు గొప్పవాడనే సత్యాన్ని స్వామి నిరూపించాడు. అందుకే హనుమలేని రామాలయం,నంది లేని శివా లయం ఉండదు.హనుమను పూజిస్తే సకల దేవతలన పూజించినట్లేనని పరాశర సంహిత చెప్పింది.శనివారం పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా పరకాల పట్టణంలోని ఆంజనేయస్వామి ఆల యాలన్నీ ముస్తాబయ్యాయి.దీక్షా విరమణలు, ఇరుముడి బంధనం, ప్రత్యేక పూజలు, అభిషేకాలకు సిద్ధం చేశారు.పట్టణంలోని ఆంజనేయస్వామి ఆల యాలు దీక్షాపరులు, భక్తుల రామ,హనుమ నామస్మరణల,అభిషేక పూజలు, భజనలతో మార్మోగనున్నాయి.

# నాణ్యమైన విద్య వనరులపై అవగాహన కలిగి ఉండాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :**



సంస్థాగత లక్ష్యాలు, నాణ్యమైన విద్య, అభిలాష నీయమైన స్థాయిలో వనరుల వినియోగంపై అధ్యాపకులు శ్రద్ధ వహించాలని రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకులను నిర్వహిస్తున్న మూడువారాల ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో అధ్యాపకులకు "సిక్స్ సిగ్మా టూల్స్ అండ్ కాపబిలిటి మెచ్యురిటీ మోడల్స్(సీఎంఎం) ఫర్ క్వాలిటీ ఆఫ్ సర్వీస్ ఇన్ ఇండస్ట్రీ అకాడెమియా" అనే అంశంపై ఆయన ప్రసంగించారు. సంస్థ లక్ష్యాల సాధనపై దృష్టిపెట్టాలని, ఆదిశలో విద్యార్థులకు బోధన చేయాలని, మూడువారాల ట్రైనింగ్ ప్రోగ్రాంలో నిర్వహిస్తున్న, నేర్చుకున్న నూతన విషయాలను విద్యార్థులకు వివరించాలని, మూల కారణాలు, వాటి విశ్లేషణ తద్వారా విషయ సేకరణపై శ్రద్ధ వహించాలని అన్నారు. సమస్యపరిష్కార నైపుణ్యాలపై దృష్టిపెట్టాలని అన్నారు. ప్రతీ పని లోటుపాట్లు లేకుండా చేసే దిశగా బోధన ఉండాలని అన్నారు. అటువంటి సమ్మిళిత నైపుణ్యాలపై విద్యార్థులను నిష్ణాతులు చేయాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాలిటెక్నిక్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

**-విది నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన శ్యామ్‌సుందర్**

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాత్‌కేకన్**

**మహబూబాబాద్,మే31,ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ అనివార్యమని మహ బూబాబాద్ జిల్లా ఎస్పి సుదీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. శుక్ర వారం మహబూ బాబాద్ ట్రాఫిక్ ఎస్సై శ్యామ్‌సుందర్ పదవి విరమణ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అంద జేశారు. అనంతరం ఎస్పి మాట్లా డుతూ శ్యామ్ సుందర్ పోలీస్ శాఖలో సుదీర్ఘంగా 40సంవత్సరాలు సర్వీస్ పూరి చేసుకొని కానిస్టేబుల్ నుండి ఎస్సై వరకు పదొన్నతి పొంది ఉద్యోగ నిర్వ హణలో అంకిత బావంతో పనిచేశాడన్నారు. పదవి విరమణ అనంతరం ఎలాంటి సహాయం కావాలన్నా నేరుగా తనను సంప్రదించవచ్చని అన్నారు. పదవి విరమణ కేవలం వత్తికే గాని వ్యక్తిత్వానికి కాదన్నారు. అత్యవసర సమ యంలో పదవి విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలను వినియో గించు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పి జోగుల చెన్నయ్య, డిఎస్పి తిరుపతిరావు, టౌన్ సిఐ దేవెందర్ పాల్గొన్నారు.



# ఫర్టిలైజర్ షాప్‌లను తనిఖీలు చేసిన సేబేదారి సిఐ

**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :**

పట్టణ కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను వ్యవసాయ అధికారులతో కలిసి సుబేదారి ఇన్‌స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి తనిఖీలు నిర్వహించి, రికార్డులను పరిశీలించారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# నిండు ప్రాణాన్ని బలికొన్న రెండు ప్రైవేట్ హాస్పిటల్స్

**- వైద్యుల నిర్లక్ష్యం వలన బలైపోయిన మహిళ**
**- ప్రాణాలు కాపాడాల్సిన డాక్టర్లే ప్రాణాలు తీస్తే ఎలా?**
**- బంధువుల నిరసనతో ఉద్రిక్తత వాతావరణం**
**- హాస్పిటల్‌కి చేరుకొని నిరసన అధిగమించిన పోలీసులు**

*వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

నగరంలో రెండు ప్రైవేట్ హాస్పిటల్‌లో మధ్య నిండు ప్రాణం బలైపోయింది. వైద్యం అందించక ఒక హాస్పిటల్. డబ్బులు కట్టలేదని మరొక హాస్పిటల్ రెండు హాస్పిటల్ మధ్యలో ఓ మహిళ ప్రాణాలు గాల్లో కలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ రోజురోజుకు ప్రైవేట్ హాస్పటల్స్ మితిమీరిపోతున్నయి. వైద్యుల్ని దేవునితో సమానంగా కొలుస్తారు. కానీ ఇక్కడ వైద్యులు యమధర్మరాజుల ప్రవర్తిస్తున్నారు. ప్రజల ప్రాణాలు కాపాడాల్సి న వైద్యులే ఇలా! చేస్తే ఎలా! అంటున్నారు. పేషెంట్ బంధువులు అంటున్నారు. వివరాల్లోకి వరంగల్ నగరంలోని నర్సంపేటకు వెళ్లే రోడ్డులో సంరక్ష హాస్పిటల్‌లో గత నెల 11వ తేదీన వాణి (42) అనే మహిళ కిడ్నీ సమస్యతో సంరక్ష హాస్పిటల్‌కు వైద్యం కోసం వచ్చిన వాణికి ఆపరేషన్ చేపిస్తే సరిపోతుందని వైద్యులు చెప్పారు. దీంతో రోగికి ఆపరేషన్ చేయించారు. అయితే ఆపరేషన్ వికటించి రోగి పరిస్థితి విషమంగా మారడంతో హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించాలని సంరక్ష యాజమాన్యం చేతులెత్తేశారు. దీంతో రోగి బంధువులు ఆందోళనకు దిగారు. అయితే యశోద ఆసుపత్రిలో అయ్యే ఖర్చు మొత్తం సంరక్ష యాజమాన్యం రోగి బంధువులకు లిఖితపూర్వకంగా రాసిచ్చారు. వెంటనే రోగిని హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. యశోద ఆసుపత్రిలో ఐదు రోజులు వైద్యం అందించిన డాక్టర్లు సంరక్ష యాజమాన్యం డబ్బులు కట్టడం



లేదని నిన్న రాత్రి వైద్యం ఆపడంతో రోగి మృతి చెందింది. వాణి మృతి చెందడంతో...మృతదేహాన్ని సంరక్ష హాస్పిటల్‌కి తరలించి హాస్పిటల్ లోనే దహన సంస్కారాలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. సంరక్ష హాస్పిటల్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. రోగి పరిస్థితి విషమించడంతో వెంటనే యశోధ ఆసుపత్రికి తరలించి చేతులు దులుపు కున్నారని మృతి చెందిన రోగి కూతురు వాపోయింది. వైద్యం అందించడం లేదని సంరక్ష యాజమాన్యానికి ఎన్నిమార్లు కాల్ చేసిన ఎవరు స్పందించలేదని కన్నీరుమున్నీరుగా విలపించింది. రోగిని తరలించే వరకు తమదే బాధ్యత అని లిఖితపూర్వకంగా పత్రం రాసిచ్చి కూడా తన తల్లి మృతికి కారకులు అయ్యారని మండిపడింది. అందుకే సంరక్ష ఆసుపత్రిలోనే తన తల్లిని మృతదేహాన్ని దహన సంస్కారాలు నిర్వహిస్తామని తెలిపారు. అక్కడకు పోలీసులు చేరుకోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఇలా ప్రజల ప్రాణాలు తీసే డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నిరసన చేస్తున్న మహిళ బందువులు, వారి కుటుంబ సభ్యుల వద్ద పూర్తి వివరాలు సేకరించి పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం మహిళా డెడ్ బాడీని పోస్టుమార్టం పంపించడం జరిగింది.

# పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన పనులు పూర్తి చేయాలి

**మొదటి పేజి తరువాయి :**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జూన్ 10వ తేది వరకు పాఠశాలల్లో చేపట్టిన మౌలిక సదుపాయాలు కల్పన పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన పనులు పురోగతి, బడిబాట కార్యక్రమంలో చేపట్టాల్సి న కార్యక్రమాలపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివో, ఎంపివోలు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎపిఓ, ఏపిఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం సమయానికి పాఠశాలలోల చేపట్టిన అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ 12వ తేదిన పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయని పిల్లలు పాఠశాలకు వస్తే తరగతులు నడుస్తాయి కాబట్టి పనులు పూర్తి చేయడానికి సాధ్యం కాదని,



జూన్ 10వ తేది వరక అన్ని పనులు పూర్తి చేయాలని అన్నారు. వర్షాలు వచ్చే అవకాశం కూడా ఉందని కాబట్టి పురోగతిలో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తయిన వెంటనే నివేదిక అందజేస్తే యాదృచ్ఛికంగా ఎంపీడీవోలతో, మండల ప్రత్యేక అధికారులతో తనిఖీ చేపిస్తామని తుదపరి నిధులు విడుదల చేస్తామని పేర్కొన్నారు. అధికారులుగా కాకుండా ఒక విద్యార్థిగా ఆలోచించి పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతులు, అవసరాలు గురించి ఆలోచించాలని, ఇంకా ఎక్కడైనా పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మాణం అవసరం ఉంటే 2వ తేది వరకు నివేదిక అందజేయాలని డీఈఓ ను అదేశించారు. ప్రతిపాదనలు మేరకు తక్షణమే నిధులు మంజూరు చేస్తామని సూచించారు.

పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు శాతం పెంపోందించేందుకు బడిబాట కార్యక్రమం చేపట్టాలని బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న పిల్లల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులక ప్రభుత్వ పాఠశాలల గొప్పతనం గురించి వివరించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 319 ప్రాథమిక పాఠశాలలో ఎల్ఈడి టీవీలు ద్వారా డిజిటల్ విద్యాభోదన జరుగుతుందని అన్నారు. అన్ని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని అనుభవజ్ఞులైన అన్ని అర్హతలున్న ఉపాధ్యాయులున్నారని నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందని తల్లిదండ్రులకు తెలియ చేయాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 5 తరగతి వరకు చదివిన విద్యార్థులు జిల్లా పరిషత్ పాఠశాలలో



చేరే విధంగా చూడాలని పద తరగతి పూర్తయిన విద్యార్థులు ఏఏ కళాశాలల్లో చదువుతున్నారనే విషయాల గురించి నివేధిక తయారు చేయాలని అన్నారు. కొంతమంది బాలికలు పదవతరగతి పూర్తి అవడంతో చదువు మాన్పిస్తున్నారని వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి చదివంచే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఎంపిడిఓలు, విద్యాశాఖ అధికారులు, ఎస్ఐ, ఎన్జిఓలు, అంగన్వాడి సూపర్ వైజర్లు, మండల క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, సహాయ కార్మిక శాకాధికారులు, బిసి, ఎస్సి, గిరిజన వసతి గృహ సంక్షేమ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి విద్యార్థుల డ్రాప్ అవుట్స్ తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీలు, మండల మహిళ సమాక్య సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్లను, ప్రభుత్వ ఉపాధ్యాయులను, ఐకేపీ సంఘాలను భాగస్వాములను చేస్తూ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో చదువుతున్న విద్యార్థులు ఎంత మంది ఉన్నారు, అందులో బాలుర,బాలికల వివరాలు, పుట్టిన తేది, వారు ఏ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ఏ తరగతి చదువుతున్నారు. తల్లిదండ్రుల వివరాలు, ప్రత్యేక అవసరాల పిల్లలు గుర్తించేందుకు ఇంటింటి సర్వే చేయాలని ఆదేశించారు. విలేజ్ ఎడ్యూకేషన్ రిపోర్టు లను తయారు చేసి తనకు అందించాలని ఆదేశించారు.కొంతమంది గ్రామస్థాయి దివ్యంగులైన పిల్లలను తల్లిదండ్రులు చదివించకుండ ఇంటటి వద్దే ఉంచుతారని అలాంటి పిల్లల వివరాలు, చదువు మధ్యలో మానేసి పనులకు వెళ్తున్న పిల్లల వివరాలు సేకరించి ఒక నివేదిక అందించాలని అన్నారు. అవసరమైతే డిమాండ్ ను బట్టి ప్రత్యేక అవసరాల పిల్లలను ప్రత్యేక పాఠశాలలకు పంపే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మధ్యలో బడిగ మానేసిని పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కేజీవీబీ పాఠశాలలను అందంగా తీర్చి దిద్దాలి రాష్ట్రంలోనే భూపాలపల్లి జిల్లాలోని కేజీవీబి లు బెస్ట్ పాఠశాలలుగా అన్నారు. దూరప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కేజీబివి లలో కావలసిన మౌలిక వసతులు అన్ని కల్పిచాలని ఎంపీడివోలను ఆదేశించారు. బాలిక విద్యా చాలా ముఖ్యమని ఆ దిశగా విద్యార్థులక భరోసా కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాం కుమార్, డిపిఓ నారాయణ రావు, డిఆర్డిఓ నరేష్, సెక్టరల్ అధికారి కిషన్ రావు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఇంజనీరింగ్ అధికారులు, ప్రధాన ఉపాధ్యాయులు, ఏపీఎంలు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.




# గ్రోమోర్ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

*పాలకుర్తి, ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో వానాకాలం సీజన్ ప్రారంభమైన సందర్భంలో జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మండల కేంద్రంలో గల మన గ్రోమోర్ సెంటర్‌ను సందర్శించారు. ఇందులో భాగంగా ఎరువుల దుకాణంలో జరుగుతున్న వివిధ పంటల విత్తనాల క్రయ విక్రయాలను పరిశీలించి మండల రైతులకు వివిధ పంటల విత్తనాలను సరిపడా అందు బాటులో ఉంచాలని ఎరువులను సకాలంలో పంపిణీచేయాలని తెలియ చేశారు. రైతులకు విత్తనాలు ఎరువుల కొరత రాకుండా వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారులతో సహా రెవెన్యూ అధికారులు, పోలీస్‌సిబ్బందిని సంయుక్తంగా విత్తన విక్రయ కేంద్రాలను సందర్శించి తనిఖీలు నిర్వహించాల్సిందిగా తెలియచేశారు. ఫర్టిలైజర్ డీలర్స్ విత్తనాలకు సంబంధించిన ఎరువులకు సంబంధించిన రికార్డులను సరిగ్గా మెయింటనెన్స్ చేస్తూ ఉండాలని, విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదని తెలియచేశారు. ఎరువులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్ నిల్వకు, ఈపాస్ మెషిన్‌లోగల నిల్వకు తేడా ఉండకుండా డీలర్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని వివరించారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర పరుశరాంనాయక్, మండల రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశం, మండల వ్యవసాయ అధికారి కె.శ్రీనివాస్‌రెడ్డి, పోలీసు సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్తినేని వెంకటేశ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భగ్గుమన్న...భానుడు


**మొదటి పేజి తరువాయి :**

వరకు రోడ్లపై జనసంచారం లేకుండా పోతోంది.గత 5 రోజులుగా ఎండల తీవ్రత మళ్లీ పెరిగింది.శుక్రవారం పరకాల పట్టణంలో అత్యధికంగా 47 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.అంతేకాకుండా ఎండలకు వేడిగాలులు కూడా తోడ వడంతో ప్రజలు తల్లడిల్లిపోయారు.భానుడు నిప్పులుగక్కుతున్నాడు. ఉదయం నుంచే భానుడి భగభగలకు పగటి ఉష్ణోగ్రతలు అమాంతంగా పెరిగి పోతు న్నాయి.ఉదయం 6 నుండి 10గంటల వరకు సాయంత్రం 5 గంటల తర్వాత మాత్రమే జనం రోడ్లపై సంచరిస్తున్నారు.మిగిలిన వేళల్లో జనం ఇళ్ళకే పరిమితమవుతున్నారు.ఈ ఎండలకు ఉపాధి హామీ కూలీలు కూడా బెంబేలెత్తిపోతుండగా చిన్నారులు కూడా వేసవి తాపం తాళలేక అల్లాడి పోతున్నారు. ఎండల తీవ్రత వల్ల ప్రయాణాలు కూడా మానుకోవడం వల్ల ఆర్టీసీతో పాటు ఆటోలు కూడా సర్వీస్‌లు లేక వెలవెల బోతున్నాయి. చిన్నా రులు, బాలింతలు, వృద్దులు పరిస్థితిపై ప్రజలు ఆందోళన చెందుతు న్నారనడంలో సందేహం లేదు.ఈసారి అత్యధికంగానే ఎండల తీవ్రత ఉంటుందని వాతావరణశాఖ నిపుణులు హెచ్చ రిస్తున్నారు. మండుటెండలకు తట్టుకోలేక ఏసీ గదుల్లో దూరి పోతున్నారు.మధ్యతరగతి వారు కూలర్‌లు పెట్టుకొని సేద తీరుతున్నారు.కొందరు చెట్ల నీడకు చేరుకుంటున్నారు. ప్రపంచ భానుడి ప్రతాపానికి చిరు వ్యాపారులు, రైతులు, ఉపాధి కూలీలు సతమతమవుతున్నారు.ఉదయం 9 దాటిందంటే చాలు భానుడు భగ్గుమంటు న్నాడు. కాలు బయట పెట్టాలంటేనే జనం జంకుతున్నారు. రాత్రి వేళల్లో వడగాలుల ప్రభావం కనిపిస్తుంది.మండుతున్న ఎండలతో జనం పానీయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు.అత్యధికంగా పండ్ల రసాలు, చెరుకు రసాలు, కూల్‌డ్రింక్స్,కొబ్బరిబొండాలు తాగు తున్నారు. ప్రస్తుతం పుచ్చ కాయలకు గిరాకీ పెరిగింది.ఎండలు ముదు రుతున్న కొద్దీ వ్యాపారులు ధరలు కూడా పెంచేస్తున్నారు. ప్రధాన రహదారుల పక్కన కూడళ్ళలో ఎక్కు వగా పుచ్చకాయలు, నిమ్మరసం,చేరుకురసం, కొబ్బరి బోండాలు అమ్ముతున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు

**డీఐఈవో ఆంజనేయరాజు**

**జనగామ టౌన్, మే 31 ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయసంవత్సరం అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు శుక్రవారంతో పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని డీఐఈవో కె.ఆంజనేయరాజు తెలిపారు. ఈసందర్బంగా డీఐఈవో కె.ఆంజనేయరాజు మాట్లాడుతూ శుక్రవారం నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కాగా, శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 906మంది హాజరు కావాల్సి ఉండగా 62మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 844మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు హాజరు కావాల్సిన మొత్తం విద్యార్థులు 8మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 5మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 3మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 389మంది విద్యార్థులకు గాను 18మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు కాగా 371మంది హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 16మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 6మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు కాగా 10మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. శుక్రవారం ఉదయం జరిగిన ప్రథమ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 914మంది విద్యార్థులకు గాను 70మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 849మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 405మంది విద్యార్థులకు గాను 24మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 381మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు డీఐఈఓ తెలియచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ



ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని, పరీక్షలకు సహకరించిన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులకు, కస్టోడియన్‌లకు, ఫ్లయింగ్‌స్క్వాడ్, సిట్టింగ్‌స్క్వాడ్ సభ్యులకు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలను తెలియచేశారు.

# బడిబాట ప్రతీ ఒక్కరి బాధ్యత

**ఎంపీడీవో రఘురామకృష్ణ**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జూన్ 3నుంచి 19వరకు బడిబాట కార్యక్రమం ప్రతీ ఒక్కరికి ఒక్కో బాధ్యత అని ఎంపీడీఓ రఘురామకృష్ణ, తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. బచ్చన్నపేట మండలకేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం ఏర్పాటు చేసిన బడిబాట అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ బడిబాటలో భాగంగా స్కూల్ ఏజ్ పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్చేలా చూడాల్సి ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా చూడాలని, చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. బడిబాటలో భాగంగా కలెక్టర్‌నుంచి మొదలు డీఈవో, ఎంఈవో, హెడ్‌మాస్టర్, టీచర్ వరకు ప్రతీ ఒక్కరికి ఒక్కో బాధ్యత అప్పగించారని, ఇదిలా ఉండగా జూన్ 3వ తేదీనుంచి 11వ రకు బడిబాటలో భాగంగా ఉదయం 7గంటలనుంచి 11గంటల వరకు పాల్గొనాలని తెలిపారు. 12వ తేదీ నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో 11వరకు కీలకంగా మారనుందని, జూన్ 3న బడిబాటలో భాగంగా గ్రామాల్లో పలు ఆర్గనైజేషన్లతో సమావేశాలు నిర్వహించి అడ్మిషన్లు పెరిగేలా చూడాల్సిన బాధ్యత సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులు, ఏఏపీసీ మెంబర్లు, హెచ్‌ఎం, టీచర్లు పేరెంట్స్‌పై ఉన్నదనానరు. వచ్చేనెల 4న గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం చేపట్టి అడ్మిషన్లు జరిగేలా చూడాలని తెలిపారు. జూన్ 11న గ్రామసభ నిర్వహించి పాఠశాల మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్చడం వంటి అంశాలపై దృష్టిపెట్టాల్సి ఉంటుందన్నారు. 12న పాఠశాల పునఃప్రారంభం కాగా, 13న ఫౌండేషన్ లిటరసీ ప్రోగ్రాం, లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రాం, 14న సామూహిక అక్షరాభ్యాసం, 15న ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ డే అండ్ గర్ల్స్ ఎడ్యుకేషన్ డే 18న డిజిటల్ క్లాసులు, ప్లానిటేషన్ పై అవేర్‌నెస్ కల్పించనున్నారు. 19న స్పోర్ట్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి డీవీఎల్ఎన్.మూర్తి, డా.సిద్దార్థరెడ్డి, ఏపీఎం నాగేశ్వరరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఐకేపీ సిబ్బంది, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.



# బడిబాట నిర్వహణకై మండలస్థాయి సమావేశం



**పాలకుర్తి, మే 31 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలకేంద్రంలో త్వరలో ప్రారంభం కాబోయే విద్యాసంవత్సరానికి సన్నద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడానికి మండలస్థాయి అధికారులచే మండలపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల నోడల్ అధికారిణి పాయం శోభారాణి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు డీఆర్‌డీవో పీడీ మండల ప్రత్యేక అధికారి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ అభివృద్ధి అధికారి రాములు మాట్లాడుతూ భావితరాలను అభివృద్ధి పరిచేలా బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నందున రాబోయే విద్యాసంవత్సరాన్ని గొప్పగా ప్రారంభించడానికి విద్యార్థులను గుర్తించి పాఠశాలస్థాయి విద్యార్థులను అందరిని బడిలో చేర్చేవిధంగా అన్నిరకాల డిపార్ట్మెంట్ అధికారులు సహకరించి బడిబాట కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని కోరారు. జూన్ 3నుంచి 19వ తేదీ వరకు వివిధ కార్యక్రమాల ద్వారా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రధానో పాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడానికి అన్నిరకాల వసతులను కల్పించడానికి ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాన్ని మండలంలో 30పాఠశాలలను ఎంపికచేయడం జరిగిందని, వాటిలో దాదాపుగా పనులన్నీ పూర్తయి విద్యార్థులకు అన్నిసౌకర్యాలు కల్పించడం జరిగింది. ఈఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకునే విధంగా అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్‌శాఖ, మహిళా శిశుసంక్షేమశాఖ, ఐకేపీ, ఐసీడీఎస్, స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు, అందరి సహకారం ద్వారా బడిబాట కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి పంచాయతీ అధికారిని పుష్పలత, ఎంపీఓ నరేందర్, హాస్టల్ వార్డెన్స్ రాయబారపు అనిల్, లక్ష్మీనారాయణ, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, జత్రుత, బింగి సంధ్యారాణి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఎమ్మార్పీ సిబ్బంది, తాడూరు రమేష్, నరేష్, సునిత, అరుణ, కిషన్,సాంబయ్య,మల్లేశ్ పాల్గొన్నారు.

## బమ్మెర పోతన గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ

**పాలకుర్తి, మే 31 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలకేంద్రంలోని తెలంగాణ గ్రంథాలయ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా యాత్రలో భాగంగా బమ్మెర పోతన గ్రామ గ్రంథాలయానికి తెలంగాణ గ్రంథాలయ అసోసియేషన్ అధ్యక్షులు ప్రొ.ఎన్.లక్ష్మణరావు, కార్యదర్శి సిహెచ్.రవికుమార్, సభ్యులు శ్రీనివాస్ సందర్శించి విద్యార్థుల పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ గ్రంథాలయాలను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతీ ఒక్కరిపైన ఉందన్నారు. దాతల సహాయంతో బల్లాలు, కుర్చీలు అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బమ్మెర పోతన గ్రంథాలయ నిర్వాహకుడు దేవసాని ఉపేందర్, గ్రామస్తులు



సుడిగెల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఫర్టిలైజర్స్ షాపులను ఆకస్మికంగా తనిఖీచేసిన సీఐ



**జనగామ టౌన్, మే 31 ప్రభాతవార్త :** విత్తన దుకాణదారులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని జనగామ సీఐ ఎల్.రఘుపతిరెడ్డి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని పలు ఫర్టిలైజర్స్ షాపులను శుక్రవారం ఎస్ఐ భరత్ తో కలిసి సీఐ ఎల్.రఘుపతిరెడ్డి ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ దుకాణ దారులు విత్తనాలు విక్రయించేటప్పుడు రైతుల వివరాలను రిజిస్టర్‌లో తప్పకుండా పొందుపరచాలని తెలిపారు. రైతులు ప్రభుత్వ లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, బీటీ 3 పత్తివిత్తనాలు ఎవరు అమ్మినా సమాచారం తెలుపాలని,నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు. దుకాణాదారులు తప్పకుండా ఎరువుల స్టాక్‌బుక్ రిజిస్టర్లను తప్పకుండా నిర్వహించాలని, విత్తనాలను ఎమ్మార్పీకంటే అధిక ధరలకు విక్రయించరాదని, ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు



**తరిగొప్పుల, మే 31 ప్రభాతవార్త :** విత్తన దుకాణదారులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని తహసీల్దార్ కిష్టయ్య అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం ఆయన మండల వ్యవసాయ విస్తరణ అధికారి సంతోషి, ఎస్ఐ శ్వేతతో కలిసి పలు ఫర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణ దారులు విత్తనాలు విక్రయించేటప్పుడు రైతుల వివరాలను రిజిస్టర్‌లో తప్పకుండా పొందుపరచాలని తెలిపారు. రైతులు ప్రభుత్వ లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, బీటీ 3 పత్తివిత్తనాలు ఎవరు అమ్మినా సమాచారం తెలుపాలని,నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు. దుకాణాదారులు తప్పకుండా ఎరువుల స్టాక్‌బుక్ రిజిస్టర్లను తప్పకుండా నిర్వహించాలని, విత్తనాలను ఎమ్మార్పీకంటే అధిక ధరలకు విక్రయించరాదని, ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# దుర్గారాశి వెంకన్న ఆధ్వర్యంలో సీపీఐలో చేరికలు

**చుంచుపల్లి, మే 31 – ప్రభాతవార్త:** మండలంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీ రజబలి కాలనీకి చెందిన సుమారు 50 కుటుంబాల వారు సీపీఐ పార్టీలో చేరారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ దుర్గారాశి వెంకన్న ఆధ్వర్యంలో గురువారం రాత్రి చేరికలు జరిగాయి. వివిధ పార్టీలకు చెందిన వీరిని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో సీపీఐ పార్టీ ఎల్లప్పుడు ప్రజలకు అండదండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, చుంచుపల్లి మండల జాయింట్ సెక్రటరీ పొలమూరి శ్రీనివాస్, జోగా అమ్ములు, ఆలీ, డింపు, దీపు, వీరప్పన్, సీనియర్ నాయకులు మల్లయ్య పాల్గొన్నారు.

# బలమైన విప్లవ ప్రజా ఉద్యమ నిర్మాణంలోనే పేదల రాజ్యం సాధ్యం

## -సీపీఐ(యంయల్) మాస్ లైన్

*నర్సంపేట, మే 31, ప్రభాతవార్త*

బలమైన విప్లవ ప్రజా ఉద్యమ నిర్మాణంలోనే పేదల రాజ్యం సాధ్యమని సీపీఐ(యంయల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్నారు. శుక్రవారం నర్సంపేట, మహేశ్వరం గ్రామంలోని అమరవీరుల ప్రాంగణంలో సిపిఐ(యంయల్)మాస్ లైన్ వరంగల్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతంగా జరిగి విప్లవోత్తేజాన్ని నింపాయి. జిల్లా కార్యదర్శి చిర్ర సూరి అధ్యక్షతన జరిగి ఈ విప్లవ రాజకీయ శిక్షణ తరగతుల్లో సీపీఐ(యంయల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్, గడ్డం సదానందం, పాయం చిన్న చంద్రన్నలు ముఖ్య అతిథులుగా హాజరై విప్లవ ప్రజా ఉద్యమాలు బలోపేతంతోనే పేదల రాజ్యం సాధ్యమవుతుంది అని పిలుపునిచ్చారు. గడిచిన 5 ఏళ్లుగా పేదల రాజ్య స్థాపన కోసం అనేక రకాల



పోరాటాలు జరిగాయని, నేటికీ జరుగుతునే ఉన్నాయని, గాంధీల రాజ్యాంగడిచి, గాడ్సేల రాజ్యాలు వచ్చాయని కానీ కమ్యూనిస్టు పార్టీలు ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ రాజ్యాధికారం సాధించేందుకు ఇంకా పేదల రాజ్యం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కంపెనీల యజమానులు వారు తయారు చేసిన వస్తువులకు వారే ధర నిర్ణయించుకుంటూరు కానీ దేశానికి తిండిపెట్టే రైతాంగం మాత్రం తాము పండించిన పంటలకు ధర నిర్ణయించుకునే పరిస్థితి లేక గిట్టుబాటు ధర, పెట్టిన పెట్టుబడి కూడా రాక అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గిట్టుబాటు ధర కోసం ఢిల్లీలో చేసిన రైతుల ఆందోళన మోడీ మెడలు వంచి, అందరికి స్ఫూర్తి దాయక మయ్యిందన్నారు. ఎద ప్రజలంతా ఐక్యమై అధికారంలోకి వచ్చిన రష్యా, చైనా దేశాల విప్లవానుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 60 మంది ప్రతినిధులు, వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు, మైదం పాణి, అర్రం అశోక్, ఎ.శ్రీనివాస్, స్వామి, కొత్తపల్లి శివ, నర్సంపేట డివిజన్ సహాయకార్యదర్శి అడ్డురి రాజు, ధార లింగయ్య, మల్లేష్, మధుసూధన్ రెడ్డి, చొప్పరి పైడి, కొమురయ్య, మహిళా నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## భద్రాచలం వెళ్లిన హనుమాన్‌స్వాములు

*దుగ్గొండి, మే 31, ప్రభాతవార్త*



మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన హనుమాన్ మాలాదారణ స్వాములు దీక్ష పూర్తి చేసుకొని ఇరుముడితో భద్రాచలంకు బయల్దేరారు. శుక్రవారం నాటికి 41 రోజుల మండల దీక్షలు నియమ నిష్టలతో చేపట్టిన హనుమాన్ మాలాదారణ స్వాములు ఇరుముడులతో భద్రచలంకు బయలుదేరి వెళ్లారు. స్వాములు ఉపవాసాలు ఘనంగా పూజలు చేశారు. జూన్ 1న హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా హనుమాన్ భక్తులు తమ దీక్ష విరమించుకున్నారు. మోర్లాల రాజు, అంకేశ్వరపు రాజాబాబు, కందికొండ సుధాకర్, బొమ్మన బన్ని, కుడితాల ప్రవీణ్, అంకేశ్వరపు మల్లస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సినీనటుడు కృష్ణజయంతి వేడుకలు

*చెన్నారావుపేట, మే 31, ప్రభాతవార్త*




ప్రముఖ సినీ నటుడు దివంగత కృష్ణ జయంతి వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆయన వీరాభిమాని గొడిశాల స్వామి ఆధ్వర్యంలో కృష్ణ చిత్రపటం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లతో పాటు పలువురికి పండ్లు పంపిణీ చేశారు. కాగా గొడిశాల స్వామి మరోసారి నటుడు కృష్ణపట్ల అమితమైన భక్తిని, ప్రేమను చాటుకున్నాడు. సాంప్రదాయ బద్ధంగా పండుగ మాదిరిగా ఇంటిని శుద్ధి చేసి నూతన వస్త్రాలు ధరించి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ప్రతి యేటా స్వామి ఇలా వేడుకలు చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, మల్లయ్య, భూపాల్, నర్సయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తోపనగడ్డతండాలో బాలిక అదృశ్యం

*చెన్నారావుపేట,మే 31, ప్రభాతవార్త*

బాలిక అదృశ్యమైన సంఘటన మండలంలోని తోపనగడ్డతండా గ్రామంలో శుక్రవారం నెలకొంది. తండాకు చెందిన పానుగంటి రజిత అనే బాలిక ఇంటివద్ద ఉంటూ తల్లిదండ్రులకు పనుల్లో తోడ్పాటును అందిస్తుందన్నారు. ఈ క్రమంలో ఈ నెల 27 రాత్రి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదన్నారు. దీంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికినా ఆచూకి లభించలేదన్నారు. కాగా బాలిక సోదరుడు నర్సింహ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గూడ అరుణ్ తెలిపారు.

## శిఖం భూములను కాపాడాలంటూ మత్స్యకారుల ఫిర్యాదు

*చెన్నారావుపేట, మే 31, ప్రభాతవార్త*



శిఖం భూములను కాపాడి మత్స్యకారులకు న్యాయం చేయాలంటూ వారు శుక్రవారం తహసీల్దార్ ఫణికుమార్‌కు ఫిర్యాదు చేశారు. మండలంలోని అక్కల్‌చెడ గ్రామ పరిధిలోని అక్కల్‌చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురవుతున్నాయంటూ మత్స్యకారులు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. దీనిపై ముగ్దుంపురం మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షుడు బోనగిరి స్వామి ఆధ్వర్యంలో తహసీల్దార్‌ను కలిసి లిఖిత పూర్వక ఫిర్యాదు అందించారు. భూముల ఆక్రమణలు తమ కుల వృత్తికి ఆటంకం కలుగుతుందన్నారు. ఇలా భూములు ఆక్రమణకు గురైతే రానున్న రోజుల్లో చెరువులు కుంటలు కనిపించకుండా పోయే పరిస్థితి ఉందన్నారు. దీనిపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టి భూములకు హద్దులు గుర్తించాలని వారు ఫిర్యాదులో విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సంఘం డైరెక్టర్ ముత్యం భద్రయ్య, మత్స్యకారులు, దోని రామచంద్రు, ముత్యం రాములు, ముత్యం రాజు, నూకల సదానందం, పెద్దల వీరన్న తదితరులు ఉన్నారు.

## హనుమాన్ నామస్మరణతో మార్మోగిన ఖానాపురం

*ఖానాపురం, మే 31, ప్రభాతవార్త*

హనుమాన్ భక్తులు మాలాదారణ మండల రోజుల దీక్ష పూర్తి చేసుకొని శుక్రవారం ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హనుమాన్ మాలాదారణ భక్తులు మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి వాడవాడన తిరుగుతూ హనుమాన్ నామస్మరణతో భక్తులతో సహా ర్యాలీగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ఒడ్డె వెంకటేష్, వీరమల్ల శ్రీను, అశోక్, బిక్షపతి, నూనెల కుమార్, రాము, నాగరాజు, అనిల్, బిక్షపతితో పాటు తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్దలతో హనుమాన్ స్వాములు ఇరుముళ్ళు

*నర్సంపేట, మే 31, ప్రభాతవార్త*



బొజ్జనాయక్ తండ నుండి శుక్రవారం జై శ్రీరామ్ అంటూ నినాదాలతో గ్రామంనుండి 52 హనుమాన్ స్వాముల భక్తులు ఇరుముళ్ళు కట్టుకొని కొండగట్టు హనుమాన్ స్వామి దగ్గరికి మరియు భద్రాచలం శ్రీ సీతారామ స్వామి దగ్గరికి బయలుదేరడం జరిగింది. ఈ ఇరుముల్లా భాగంగా శుక్రవారం డీజె సంబరాలతో మరియు వారి కుటుంబాలతో అంగరంగ బొజ్జ నాయక్ తండలో వైభవంగా ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా భోజనాలు తండా గురుస్వామి అయినటువంటి అజ్మీరా భద్రి నాయక్ మరియు బట్టు గోపీ, భూక్యా రాజు నాయక్, అజ్మీర తిరుపతి, తోటి స్వాములతో బయలుదేరడం జరిగింది.

## ఫర్టిలైజర్స్,సీడ్ షాపులను తనిఖీ చేసిన సిఐ

*నెక్కొండ, మే 31, ప్రభాతవార్త*



సిపి ఆదేశాల మేరకు నెక్కొండ సిఐ చంద్రమోహన్‌తో కలిసి నెక్కొండ పోలీస్ సిబ్బంది మరియు అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్‌తోని నెక్కొండ మండలంలోని ఫర్టిలైజర్స్ మరియు సీడ్ షాపులను శుక్రవారం తనిఖీ చేశారు. ఇందులో స్టాక్ ఎంత వచ్చింది ఎవరెవరు కమ్మిన్ను అమ్మిన వారికి ఫోన్ చేసి కూడా తెలుసుకున్నారు. అధిక ధరలతో అమ్మిన లేదా కల్తీ అమ్మిన లేదా విత్తనాలను కృత్రిమ కొరత సృష్టించిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోబడునని అన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రతి ఒక్కరికి పోలీసు వారి విజ్ఞప్తి ఏమనగా మీమీ గ్రామాలలో ఎవరైనా కల్తీ విత్తనాలు అమ్మిన ఎక్కువ ధరతో అమ్మిన 8712685236కి సమాచారం ఇవ్వగలరని నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు.

## వడదెబ్బకు గుర్రై ఒకరు మృతి

*చెన్నారావుపేట, మే 31, ప్రభాతవార్త*




వడదెబ్బకు గుర్రై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన పల్లకొండ ఐలయ్య వడ దెబ్బకు గుర్రై గురువారం రాత్రి మరణించాడు. విషయాన్ని తెలుసుకున్న ఏకలవ్య సంఘం బాధ్యులు ఆయన స్వగృహానికి చేరుకొని ఐలయ్య మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, ఐలయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి 3000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పులిశెరు జంపయ్య, ప్రధాన కార్యదర్శి పల్లకొండ తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురి శ్రీను, పులిశెరు సమ్మయ్య, పులిశెరు రాజేందర్, వెంకటేష్, కుమారస్వామి, పల్లకొండ సారయ్య, పల్లకొండ మల్లయ్య, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ పొగాకు తాగడం, తినడం, వల్ల జరిగే అనర్థాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పొగాకులో నికోటిన్ అనే పదార్థం ఉండడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ లాంటి ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. పొగాకు సేవించడం వల్ల పొగాకు తాగే వారికి కాకుండా ఇంట్లో చిన్న పిల్లల పై పొగాకు ప్రభావం చూపుతుందని చిన్న పిల్లల లో దగ్గు, శ్వాస కోశ వ్యాధులు రావడం గమనిస్తున్నారన్నారు. యువత తాత్కాలిక ఆనందానికి అలవాటు పడి పొగ త్రాగడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ప్రజలలో పొగాకు సేవించడం వల్ల జరిగే నష్టాల పై క్షేత్ర స్థాయిలో అవగాహన తీసుకు రావాలని ఆశ వర్కర్ల కు జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ నాగరాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, డిస్ట్రిక్ట్ క్వాలిటీ మేనేజర్ డాక్టర్ భాను, డి.పి.ఓ చిరంజీవి, సూపర్ వైజర్ శ్రీ తదితరులు పాల్గొన్నారు.




జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన ఆశా వర్కర్‌లు

భూపాలపల్లి, మే31, ప్రభాతవార్త

ఆశా వర్కర్‌ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సీఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సహాయ కార్యదర్శి ఆకుదారి రమేష్, మెట్టుకొండ లక్ష్మి, ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతం విజయ, ఐరెడ్డి తిరుమల, కుంచాల రాధిక, స్వరూప, భారతి, సుమ లత, ప్రియాంక, సునీత, కవిత, శంకరమ్మ పాల్గొన్నారు.

## ఉత్సాహంగా అథ్లెటిక్స్ పోటీల ఎంపిక

భూపాలపల్లి, మే31, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు. పోటీలను అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పొక్కూరి చిన్న రాజయ్య ప్రారంభించారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులకు పలు రకాల పోటీలను నిర్వహించారు. జూన్ 6 నుండి హన్మకొండలో జరిగే పోటీలకు 30 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య, సభ్యులు పర్స శ్రీనివాస్, జాగరి అజయ్‌కుమార్, సారంగపాణి, జెడికె రాజమ్మ, పీఈటీలు ప్రసాద్, కోచ్‌లు విజయ్‌కుమార్, ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఇంటర్‌యూనివర్సిటీ బాల్‌బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, మే 31 ప్రభాతవార్త :



ఈనెల 31నుంచి జూన్ 3వ తేదీ వరకు చెన్నైలోని జెప్పియార్ యూనివర్సిటీలో జరుగు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాల్‌బ్యాడ్మింటన్ (పురుషుల) టీంను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో ఖమ్మం విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల నుంచి ఇ.సందీప్, హన్మకొండ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి డి.తేజ, ఖమ్మం ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్ కళాశాల నుంచి కె.నాగబాబు, జె.ఓంకార్, వరంగల్ శ్రీఅరుణోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల నుంచి యు.మోహన్, హన్మకొండ వాగ్దేవి డిగ్రీ కాలేజీ నుంచి కె.గణేష్, కె.సిద్ధార్థ, మణుగూరు టీటీటీడబ్ల్యుఆర్‌డీసీ నుంచి ఎం.రామకృష్ణ, వరంగల్ సీకెఎం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి జి.అనిల్, నర్సంపేట టీటీడబ్ల్యుఆర్ఎఫ్‌పీ నుంచి పి.మోహన్ ఉన్నట్లు, వీరికి మేనేజర్‌గా ఖమ్మం విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల అధ్యాపకులు పి.మధు వ్యవహరిస్తారని ఆచార్య వై.వెంకయ్య తెలిపారు.

## జూన్ 5న తెలంగాణ ఐసెట్

ఎడ్యుకేషన్ కేయూ, మే 31 ప్రభాతవార్త :

జూన్ నెల 5, 6తేదీలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ఎంపికచేసిన కేంద్రాల్లో 2024-25సంవత్సరంలో ఎంబీఏ/ఎంసీఏ ప్రవేశాల కొరకు నిర్వహించు టీఎస్ఐసెట్-24 హాల్‌టికెట్‌లను శుక్రవారం నుంచి వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని టీఎస్ఐసెట్-24కన్వీనర్ ఆచార్య ఎస్.నరసింహాచారి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే 0870-2958088 నంబర్‌కు ఫోన్ చేయవచ్చునని తెలియచేశారు.

## జూన్ 2న కేయూలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు

ఎడ్యుకేషన్ కేయూ, మే 31 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్లు, జూన్ 2వ తేదీ ఉదయం 8.గంటలకు విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో ఇన్‌చార్జి వైస్‌ఛాన్సలర్ వాకాటి కరుణ జాతీయజెండాను ఆవిష్కరిస్తారని, బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరై అమరవీరుల త్యాగాలకు నివాళి అర్పించాలని తెలియచేస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఒక సర్క్యులర్ విడుదల చేశారు.

## హన్మకొండ ఏకశిల పార్క్‌లో వరంగల్ షీటీమ్ అవగాహన సదస్సు

**-సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి**

**-షీటీమ్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కంచి విద్యాసాగర్**

ప్రభాతవార్త-బాలసముద్రం:

నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు అవగాహన పెంచుకొని జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీటీమ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కంచి విద్యాసాగర్ అన్నారు. ఏకశిలపార్కులో దాదాపు 100 మందికి సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు ఈవ్‌టీజింగ్‌పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ 1930కి ఫిర్యాదు చేయాలి. అన్‌నోన్ నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీటీమ్ వారికి సమాచారం ఇవ్వాలని, మా షీటీమ్ మొబైల్ నెంబర్స్ సిపి వాట్సాప్ నెంబర్ 8712685257, సిఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కి ఫిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని అన్నారు. మహిళలకు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకశిల పార్క్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, జనరల్ సెక్రటరి సోమయ్య, గవర్నర్ వెంకటేశ్వర్‌రావు, కోటేశ్వర్‌రావు, కమలాకర్, విజయ్‌కుమార్, షీటీమ్ నుండి ఎస్ఐ విద్యాసాగర్, హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, కానిస్టేబుల్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

భూపాలపల్లి, మే31, ప్రభాతవార్త

సింగరేణి ఎన్నికల్లో గని కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల అనంతరం సింగరేణిలో జరిగిన 7వ దఫా గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి 5, ఐఎన్‌టియుసి 6 డివిజన్‌లలో ప్రాతినిధ్య హోదాను దక్కించుకోగా ఏఐటియుసి గుర్తింపు సంఘంగా నిలిచిందన్నారు. సింగరేణి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు, కార్మికులకు సీనియారిటీ ప్రకారం క్వార్టర్స్ అలాట్‌మెంట్, 250 గజాల ఇంటి స్థలం, పని స్థలాల్లో క్యాంటీన్లు, సింగరేణిలో భూగర్భ గనులను ఏర్పాటు చేయాలన్నారు. కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్యసదుపాయం కల్పించుటం కోసం అత్యాధునిక పరికరాలు, వైద్య సిబ్బందిని నియమించాలని, బదిలీలు, ప్రమోషన్‌లు పారదర్శకంగా నిర్వహించాలని, వారసత్వ ఉద్యోగాలను కొనసాగించాలని, అన్ని ఏరియాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్‌లను వెంటనే అందజేయాలని కోరారు. గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఆరు మాసాలు గడచినా ఆర్ఎల్‌సి నుండి ఎటువంటి అనుమతులు రాలేదని తక్షణమే గుర్తింపు లేఖను అందజేయాలని, ఆదాయపు పన్ను విషయంలో పార్లమెంట్‌లో బిల్లు తీసుకువచ్చేందుకు ఒత్తిడి తీసుకురావాలని, రిటైర్‌మెంట్ కార్మికులకు కనీసం పెన్షన్ 15 వేలు అందజేయాలని చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు.

## ఉద్యోగ విరమణ కార్మికునికి ఏఐటియుసి సన్మానం

భూపాలపల్లి, మే31, ప్రభాతవార్త



భూపాల పల్లి ఏరియాలోని కేటికే 5వ గని కార్మికుడు కాసర్ల నాగేశ్వర్‌రావు ఉద్యోగ విరమణ చేయగా ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ చేసిన నాగేశ్వర్‌రావుకు శాలువ కప్పి సన్మానం చేశారు. నాయకులు మల్లికార్జున్‌రావు, ఆంజనేయులు, నారాయణమూర్తి, రాయమల్లు, తిరుపతిరెడ్డి, శంకర్, నాగేంద్రబాబు, రాజేందర్, రమేష్, శ్రీనివాస్, వీరన్న, సతీష్, రాంచందర్, సమ్మిరెడ్డి, హరినాథ్‌సింగ్ పాల్గొన్నారు.

## చెల్పూర్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గణపురం, మే 31, ప్రభాతవార్త

మండలంలోని చెల్పూర్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా చలివాగు విద్యుత్ సరఫరా నిలిపివేయడ జరుగుతుందని ట్రాన్స్ కో ఏఈ వెంకటరమణ తెలిపారు. ఆర్డీవో కార్యాలయం నుండి కుందారుపల్లి గ్రామం వరకు మరమ్మతుల పనుల కారణంగా ఉదయం 7:30 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

**-ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ**

బయ్యారం,మే31,ప్రభాతవార్త

సంక్షోభంలో కూరుకపోతున్న రైతంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి జిల్లా నాయకులు మోకాళ్ల మురళికృష్ణలు అన్నారు. శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రం నుండి తహశిల్దారు కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాబాలే లక్ష్యంగా పనిచేసే ప్రైవేట్ విత్తన కంపెనీలు రైతంగానికి కల్తీ, నాణ్యతలేని విత్తనాలను అధిక ధరలకు అంటగడుతున్నా రన్నారు. ప్యాకెట్ ధర 864ఉండగా రూ.1500 నుండి 2వేల వరకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. అధిక ధరల విక్రయదారులపై



ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100రోజుల్లో ఆరు గ్యారెంటిలను అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు ఆగస్టు 15వరకు రైతురుణమాఫి చేస్తామనడం ఆస్యాస్పదంగా ఉందన్నారు. కార్పోరేట్ కంపెనీలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేకపోవడం శోచనీయం అన్నారు. రైతంగానికి అవసరమైన అన్నిరకాల విత్తనాలు 75శాతం సబ్సిడిపై ప్రభుత్వమే సరఫరా చేయాలని, అదేవిధంగా వ్యవసాయ పరికరాలను కూడా 75శాతం సబ్సిడితో అందజేయాలన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామగిరి బిక్షం, బానోత్ నర్సింహ, ఉపాధ్యక్షుడు పూనం లింగన్న, మేకపోతుల నాగేశ్వర్‌రావు, మాదంశెట్టి నాగేశ్వర్‌రావు, సమ్మయ్య, బిక్షం, లింగమల్లు, వీరభద్రం, తిరుమలేష్, లింగయ్య, శోభన్, మంగిలాల్, మహేష్, స్వామి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## విద్య హెర్బల్ కారం ఫ్యాక్టరీని మూసివేయాలి

మరిపెడ,మే31,ప్రభాతవార్త



కారం ఫ్యాక్టరీలో విషవాయువు వెదజల్లడంతో ప్రజలకు ఊపిరితిత్తుల జబ్బులు వస్తున్నాయంటూ గ్రామ ప్రజలు విద్యార్బల్ ఫాక్టరీని మూసివేయాలని శుక్రవారం ఫ్యాక్టరీ ఎదుట ధర్నాకు దిగారు. గ్రామప్రజల కథనం ప్రకారం విద్య హెర్బల్ కారం ఫ్యాక్టరీ నుండి విషవాయువులను వెదజల్లి ఊపిరిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నందున మిల్లును మూసివేయాలని కోరారు. గత కొంతకాలంగా హర్బల్‌ఫ్యాక్టరీలో రసాయనాల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే నల్ల చెరువు కలుషితమైందన్నారు. గ్రామప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఇప్పటికైనా ఫ్యాక్టరీని మూసివేసే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా సంఘటనా స్థలానికి ఎస్సై సంతోష్ చేసుకొని ఫ్యాక్టరీకి తాళం వేయించారు. దీంతో ఆందోళనకారులు అక్కడి నుండి వెనుదిరిగారు. ఈ ధర్నాలో ఎం.డి అజీజ్, ఏ.లక్ష్మయ్య, నాగేవ్వర్‌రావు, లక్ష్మినారాయణ, వెంకట్‌రెడ్డి, శివశంకర్, పరుశురాములు పాల్గొన్నారు.

## నకిలి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెండ్యాల దేవేందర్**

మహబూబాబాద్,మే31,ప్రభాతవార్త



రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ అన్నారు. శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ఎం.లక్ష్మినారాయణతో కలసి పట్టణంలోని బాలాజి అగ్రిమాల్‌లో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. దుకాణంలో పత్తి, మిరప, వరి విత్తనాలను పరిశీలించారు. విత్తన పాకెట్‌లపై ముద్రించిన బ్యాచ్ నెంబర్, తయారుతేది, గడువుతేది, లాట్ నెంబరు, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నాసిరకం విత్తనాలు అమ్మితే పిడియాక్టు నమోదు చేస్తామన్నారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

## విద్యావ్యవస్థను బ్రష్టు పట్టిస్తున్న డిఈవోను సస్పెండ్ చేయాలి

**-అకారణంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని తొలగించారు**

**-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బొడ రమేష్‌నాయక్**

మహబూబాబాద్,మే31,ప్రభాతవార్త

జిల్లాలో విద్యావ్యవస్థను బ్రష్టు పట్టిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావును సస్పెండ్ చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బొడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. ఇటీవల జిల్లా విద్యాశాఖలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహించిన పార్వతి అనే గిరిజన మహిళను అకారణంగా విధుల నుండి తొలగించారని వెంటనే ఆమెను విదుల్లోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్‌లో గిరిజన ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. గత కొన్ని రోజుల నుండి గిరిజన ఉద్యోగిని తొలగించారని ఆందోళనలు నిర్వహించిన జిల్లా అధికారులు కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ఎలాంటి విద్యా అర్హత లేకుండా డిఈవోగా కొనసాగుతునన రామారావును వెంటనే సస్పెండ్ చేసి పార్వతిని విదుల్లోకి తీసుకోవాలన్నారు. బాలాజినాయక్, రమేష్‌నాయక్, హతిరాంనాయక్, రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ అనివార్యం

మహబూబాబాద్,మే31,ప్రభాతవార్త



ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ అనివార్యమని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కలావతిబాయి అన్నారు. శుక్రవారం పిహెచ్‌ఏ వీర వసంతరాణి పదవి విరమణ సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంకితభావంతో విదులు నిర్వహించినట్లు తెలిపారు. 317జివో ప్రకారం ప్రభుత్వ మెడికల్ కాలేజికి పిహెచ్‌ఎస్‌గా వచ్చారన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన వీర వసంతరాణిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటిడియంహెచ్‌వో అంబరీష, మెడికల్ కాలేజి వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ శ్యాంసుందర్, ఏడి రవీంద్రనాథ్, ఏవో రఘు, వైద్యాధికారి డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ విజయ్, డాక్టర్ శివ, ఇంచార్జ్ డిపిహెచ్‌ఎన్‌వో కావేటి మంగమ్మ, కాలేజి సిబ్బంది పిడిఎంఓలు, ఎం.ఎల్‌హెచ్‌లు, క్వార్టర్ స్టాఫ్ సిస్టర్‌లు, పిహెచ్‌ఎన్‌లు, సబ్‌యూనిట్ ఆఫిసర్ శ్రీనివాస్, ఆరోగ్య విస్తరణ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే విజయం

**-పట్టణ ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి**

పరకాల, మే 31, ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ నుండి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిదే గెలుపని బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన బీజేపీ, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలతో పాటు స్వతంత్రులపై బీజేపీదే పై చేయిగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో కూడా రెండు ఎమ్మెల్సీలను బీజేపీ గెలిచిన విషయాన్ని పట్టభద్రులు గమనిస్తున్నారని ఈసారి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుల మద్దతు బీజేపీకే ఉంటుందని తిరుపతి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలకు గాను సుమారు 12 నుండి 13 బీజేపీ ఎంపీ అభ్యర్థులు గెలవడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారం చేపడితే దేశం సుభిక్షంగా ఉంటుందన్న విషయాన్ని అందరు గమనిస్తున్నారని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఏ ఎన్నికల్లోనైనా బీజేపీ పార్టీయే విజయానికి ముందుంటుందని ఆయన వెల్లడించారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లొంగ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారంలో తిరగడం జరిగిందని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో తిరిగినప్పుడు విద్యావంతులైన పట్టభద్రులు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిపై ఆసక్తి చూపారని ఆయన స్పష్టం చేశారు.

## నకిలి విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసు తప్పదు

**-విత్తనషాపులను తనిఖి చేసిన ఎస్సై ఉపేందర్**

బయ్యారం,మే31,ప్రభాతవార్త



నకిలి విత్తనాలు విక్రయిస్తే వారిపై క్రిమినల్ కేసు తప్పదని బయ్యారం ఎస్సై ఉపేందర్ అన్నారు. శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రామోజితో కలసి మండలంలో ఆగ్రోస్ రైతుసేవా కేంద్రం, సుజాత ట్రేడర్స్, లక్ష్మి గణేష్ షాపుల్లో సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. స్టాక్ రిజిస్టర్, ప్రిన్సిపుల్ సర్టిఫికెట్, క్యాష్ బిల్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బయ్యారంలో ఎక్కడైనా నకిలి విత్తనాలు, అన్ ఆథరైజ్‌డ్ కంపెనీ విత్తనాలు, మోబైల్ వాహనాల ద్వారా, హ్యాండ్ టూ హ్యాండ్ ద్వారా విత్తనాలు విక్రయిస్తే వారిపై పిడియాక్టులు పెట్టడానికి కూడా వెనుకాడబోమన్నారు. ఏవో రామోజి మాట్లాడుతూ నకిలి విత్తనాలు విక్రయిస్తే షాపు లైసెన్స్‌ను రద్దు చేస్తామన్నారు. మండల టాస్క్‌ఫోర్స్ టీం ద్వారా నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామన్నారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

## హెడ్‌కానిస్టేబుల్ మనోహర్ ఆత్మహత్య

మహబూబాబాద్,మే31,ప్రభాతవార్త



జిల్లా పోలీస్ కార్యాలయంలోని కంట్రోల్ రూంలో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బత్తిని మనోహర్(50) శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మున్సిపాలిటి పరిధిలోని తాళ్లపూసపల్లి రోడ్‌లోని ఒ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అతని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి పోలీస్ వేల్ఫేర్ తరుపున రూ.20వేలు అందించారు. ఎస్పి వెంట పోలీస్ అధికారులు ఉన్నారు.

## కాకతీయ కళాతోరణాన్ని తొలగించడం బాధాకరం : ఎంపి రవిచంద్ర

ఇనుగుర్తి, మే 31, ప్రభాతవార్త

రాజముద్ర నుండి కాకతీయ కళాతోరణాన్ని తొలగించడం బాధాకరమని,తెలంగాణ చరిత్రను మరుగున పడేయ్యడానికే కాంగ్రేస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని రాజ్యసభ ఎంపి వద్దిరాజు రవిచంద్ర అన్నారు.శుక్రవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... గత 10సంవత్సరాలుగా కేసిఆర్ పాలనలో తెలంగాణ ఖ్యాతి ఖండంతరాలకు దాటిందన్నారు.ఇలాంటి అనావాళ్ళను తుడిచేయ్యాలని చూడడం మంచిదికాదని, కాకతీయుల పాలనలో నిర్మించిన గొలుసుకట్టు చెరువులు, ప్రతి గ్రామంలో దేవాలయాలు నిర్మించిన ఆదర్శనీయు కాకతీయులన్నారు.అనాటి చరిత్రకు తార్కాణాలకే ఈ కకతీయ కళాతోరణాలని, వాటిని కాంగ్రేస్ ప్రభుత్వం తొలగిస్తామనే నిర్ణయాన్ని మార్చుకోవాలన్నారు.



# తొర్రూరు వార్త

## ఫ్లెక్సీలకు ముందస్తు అనుమతి తీసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

తొర్రూరు,మే 05,ప్రభాతవార్త



పట్టణ కేంద్రంలో ఫ్లెక్సీలు,హోర్డింగ్‌లు పెట్టుకోవాలంటే మున్సిపల్ కార్యాలయంలో ముందస్తు అనుమతి తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు.శుక్రవారం మున్సిపల్ కార్యాయంలో ఆయన మాట్లాడుతూ తొర్రూరు పట్టణ పరిధిలో ఫ్లెక్సీలు ఎక్కడపడితే అక్కడ ఎలా పడితే అలా హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం ఇక కుదరదని మున్సిపల్ అనుమతి తీసుకున్న తర్వాతనే రాజకీయ పార్టీలు ఇతర వ్యాపార వాణిజ్య యజమానులు విద్యాసంస్థలు ఎవరైనా అనుమతి తీసుకున్న తర్వాతనే ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఫ్లెక్సీల యొక్క సైజును బట్టిరుసుము నిర్ణయించబడుతుందని అన్నారు.అనుమతి తీసుకోని వారిపై మున్సిపల్ ఆక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజల అసౌకర్యం ట్రాఫిక్ కు అంతరాయం కలిగే ప్రాంతాల్లో అనుమతులు ఇవ్వబోమని తెల్పి చెప్పారు.ఫెక్సీల రుసుము చెల్లించిన తర్వాత నిర్దిష్ట సమయాన్ని కూడా వారికి తెలియజేయడం జరుగుతుందన్నారు.కావున ప్రతి ఒక్కరు ఫ్లెక్సీలు అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి ఖురేషి మేనేజర్ కట్టస్వామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అవసరం



తొర్రూరు,మే 31,ప్రభాతవార్త

సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అవసరమని శివయాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాకురాలు,ఎరుకల సంఘం మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ అన్నారు. స్థానికులు నడిగడ్డ యాదిగిరి,నడిగడ్డ శివాని ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని శివ యాదవ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని గోశాలలో గోవులకు దానా,కూరగాయలు అందజేశారు.ఈ సందర్బంగా ట్రస్టు ఉపాధ్యక్షుడు నడిగడ్డ శ్రీకాంత్ తో కలిసి శైలజ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అని,ఎంతమంది హృదయాల్లో స్థానం సంపాదిస్తామన్నది ముఖ్యమని తెలిపారు.మరణానంతరం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలవాలంటే సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్,ఎరుకల సంఘం మండల నాయకుడు నడిగడ్డ సంపత్,దుబ్బాక వెంకటరెడ్డి,మహేష్,మెగా పవర్ యువసేన గౌరవ అధ్యక్షుడు సయ్యద్ చాంద్ పాషా, ఉమేష్, శంకర్, సతీష్, అశోక్, యాకన్న, శివ, అనిల్, గోశాల ప్రతినిధులు కేవ్ సింగ్,గోశాల వైస్ ప్రెసిడెంట్ గోపాల గోవర్ధన్ పాల్గొన్నారు.

## నఖిలి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

నర్సింహులపేట, మే 31, ప్రభాతవార్త

నఖిలి విత్తనాలను విక్రయిస్తే విక్రయ కేంద్రాలపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని తహశీల్దార్ నాగరాజు తెలిపారు.శుక్రవారం రెవెన్యు,పోలీస్,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహేంద్ర, భారతి,లక్ష్మిసాయి ట్రెడర్స్ విత్తనాలు ఎరువుల షాపులపై ఆకస్మీకంగా దాడులు నిర్వహించి,షాపుల్లో ఉన్న విత్తనాలను,సంబందిత రికార్డులను పరిశీలించారు.విత్తనాలను విక్రయిస్తే రికార్డుల్లో నమోదు చేయడంతోపాటు కొనుగోలు దారులకు రశీదులు ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్ కుమార్,మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ,విత్తన డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతిని విజయవంతం చేయండి

నర్సింహులపేట, మే 31, ప్రభాతవార

నేడు హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు అలువాల నవీన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ....హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని యోగానంద లక్ష్మినర్సింహా స్వామి ఆలయంలో ఉన్న పంచ విగ్రహాలను,మారుతి నగర్‌లోని హనుమాన్ ఆలయానికి తీసుకొచ్చి బైక్ ర్యాలీయ నిర్వహించడంతోపాటు సాయిత్రం నిర్వహించే ఊరేగింపు కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హజరై విజయవంతం చేయాలని కోరారు.


## సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అవసరం....

తొర్రూరు,మే 31,ప్రభాతవార్త :

సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అవసరమని శివయాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాకురాలు,ఎరుకల సంఘం మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ అన్నారు.స్థానికులు నడిగడ్డ యాదిగిరి,నడిగడ్డ శివాని ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని శివ యాదవ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని గోశాలలో గోవులకు దానా,కూరగాయలు అందజేశారు.ఈ సందర్బంగా ట్రస్టు ఉపాధ్యక్షుడు నడిగడ్డ శ్రీకాంత్ తో కలిసి శైలజ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అని,ఎంతమంది హృదయాల్లో స్థానం సంపాదిస్తామన్నది ముఖ్యమని తెలిపారు.మరణానంతరం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలవాలంటే సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్,ఎరుకల సంఘం మండల నాయకుడు నడిగడ్డ సంపత్,దుబ్బాక వెంకటరెడ్డి,మహేష్,మెగా పవర్ యువసేన గౌరవ అధ్యక్షుడు సయ్యద్ చాంద్ పాషా, ఉమేష్, శంకర్, సతీష్, అశోక్, యాకన్న, శివ, అనిల్, గోశాల ప్రతినిధులు కేవ్ సింగ్,గోశాల వైస్ ప్రెసిడెంట్ గోపాల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.


## జీఎం పర్సనల్‌కు పదవీ విరమణ సన్మానం

*రుద్రంపూర్, మే 31 - ప్రభాతవార్త:*

పదవీ విరమణ పొందుతున్న జీఎం పర్సనల్ హనుమంతరావును ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువ కప్పి సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భీముడు, చిలక రాజయ్య, గోపి కుమార్, మోహన్‌రెడ్డి, నటరాజ్, రంగారావు, శేఖర్, లక్ష్మణరావు, మల్లారం కొమరయ్య, సత్యనారాయణ, సబీర్, తిరుపతి, ఆదామ్, చారి పాల్గొన్నారు.



## గుర్తు తెలియని వ్యక్తి మృతి

*చండ్రుగొండ, మే 31 - ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన చంద్రుగొండలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని ఆనుకొని ఊరచెరువు కట్టపై గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో శవంగా శుక్రవారం లభించాడు. వివరాలిలా ఉన్నాయి... బస్టాండ్ ప్రాంగణాన్ని ఆనుకొని చెరువుకట్టపై ఓ వ్యక్తి శవం ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై మాచినేని రవి ఆధ్వర్యంలో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అతడి జేబులో ఉన్న గుర్తింపు కార్డు ఆధారంగా మంచుపల్లి మండలం గరిమెళ్లపాడుకు చెందిన కర్రి పాపారావు (56)గా గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ఏజెన్సీ ప్రాంత ఎస్సీలకు తీరని అన్యాయం జరిగింది

*కొత్తగూడెం అర్బన్, మే 31 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు తీరని అన్యాయం జరిగిందని, న్యాయం చేయాలని ఏజెన్సీ ప్రాంత వెనుకబడ్డ ఎస్సీ కులాలకు రిజ్వేషన్లు అమలు చేయాలని షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ అన్నారు. స్థానిక కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లాలు నాలుగు, 86 మండలాలు సుమారు పది లక్షల జనాభా కలిగిన వారి తరపున ప్రాతినిధ్యం వహించడానికి గ్రామ సచివాలయంలో మండల పరిషత్, జిల్లా పరిషత్‌లో ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల సమస్య చెప్పుకునే అవకాశం లేకుండా రాజకీయ వివక్షత చూపడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలను గిరిజనేతరులుగా అభియోగం మోపి రాజకీయ ప్రాతినిధ్యంతో పాటు గంతలో ఉన్న భూములను పల్లె ప్రకృతి, వైకుంఠ ధామాలు, ప్రభుత్వ భవనాల కోసం బలవంతంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గుంజుకున్నారన్నారు. ఈ సమావేశంలో గొల్లపల్లి దయానందరావు, ఎనగంటి కృపాకర్‌రావు, గిరీశం, కన్నం చంద్రయ్య, చలిగంటి కొమరయ్య, కొపటి నాగరాజు, కండె రాములు పాల్గొన్నారు.



## అగ్నికి ఆహుతౌతున్న హరితవనం చెట్లు

చిన్నగూడూరు,మే31,ప్రభాతవార్త

హరితవనం కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపుల నాటిన చెట్లు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. శుక్రవారం మండలంలోని జయ్యారం గ్రామ సమీపంలోని పచ్చని చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. అధికారుల పర్యవేక్షణ లోపం, అధికారులు రైతులకు సరైన అవగాహన కల్పించకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఎంపీడీవోకు సన్మానం

కొత్తగూడెం, మే 31 - ప్రభాతవార్త:

సుదీర్ఘకాలం పంచాయతీరాజ్ విభాగంలో వివిధ క్యాడర్లలో ఉన్నత సేవలు అందించి 28 సంవత్సరాల సర్వీస్ పూరితం చేసుకొని సుజాతనగర్ ఎంపీడీవోగా పదవి విరమణ పొందిన తలుగు వెంకటలక్ష్మీని ఆత్మీయ పదవీ విరమణ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ మినీస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిలర్ వై.శ్రీకాంత్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ వెల్డి ప్రసాద్, అంబికాదేవి, ఉద్యోగులు సన్మానించారు.

## పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

హసన్ పర్తి ప్రభాతవార్త:

పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హసన్ పర్తి పిహెచ్‌సిలో నిర్వహించిన ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ బ్యానర్లు, ప్ల కార్డులు, నినాదాలతో తహసిల్దార్ కార్యాలయం వరకు నిర్వహించి మానవహారం నిర్వహించడం జరిగింది. అనంతరం ఎన్‌సిడి కాన్ఫరెన్స్ హాల్‌లో డిఎంహెచ్ఓ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి శ్రీనివాస్ హార్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రామక శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. అనంతరం పొగాకకు




ఉత్పత్తులను వాడబోమని ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమా శ్రీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎం, హెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, డిప్యూటీ డిఎం, హెచ్ఓ డాక్టర్ యాకూబ్ పాషా, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ హిమ బిందు, డాక్టర్ ఇష్ఫ్టర్ అహ్మద్, డాక్టర్ ప్రభు దాస్, డాక్టర్ అనిల్ రెడ్డి, జిల్లా మాస మీడియా అధికారి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ దరఖాస్తుదారులకు ప్రభుత్వ సూచనలు

హనుమకొండ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:

గ్రూప్-1 సర్వీస్‌ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు జూన్ 1 నుండి కమిషన్ వెబ్సైట్లో పరీక్ష ప్రారంభం అయ్యేవరకు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవచ్చు అని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులను ఉదయం 9 గంటల నుంచి పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రం గేట్ ఉదయం 10 గంటలకు మూసి వేయబడుతుంది. 10 గంటల తర్వాత అభ్యర్థులు ఎవరు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతించబడరు. అభ్యర్థులకు ముందుగా ముద్రించిన వివరాలతో కూడిన వ్యక్తి గతీకరించిన ఓఎంఆర్ జవాబు పత్రం అభ్యర్థులకు అందించబడుతుంది. అభ్యర్థులు పరీక్షా ప్రారంభించే ముందు ఓఎంఆర్ పత్రం, ప్రశ్న పత్రంపై ముద్రించిన సూచనలను అనుసరించాలని తెలిపారు. కాబట్టి అభ్యర్థి సౌలభ్యం కోసం చివరి నిమిషంలో గందరగోళాన్ని నివారించడానికి బబ్లింగ్ మొదలైన వాటికి సంబంధించిన సూచనలను, విధానాన్ని అర్థం చేసుకోవడానికి కమిషన్ వెబ్సైట్‌లో నమూనా ఓఎంఆర్ షీట్ అందుబాటులో ఉంచబడుతుందని, అభ్యర్థులు మోడల్ ఓఎంఆర్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు పరీక్షా సమయం పూర్తయ్యే వరకు పరీక్ష హాల్ నుండి బయటకు రాకూడదని, పరీక్ష హాలు నుండి బయలుదేరే ముందు అభ్యర్థి ఓఎంఆర్ జవాబు పత్రాన్ని ఇన్విజిలేటర్లకు అందజేయాలని తెలియజేశారు. హాల్ టికెట్‌పై ముద్రించిన సూచనలను కూడా అభ్యర్థులకు అందుబాటులో ఉంచారు. అభ్యర్థులు ప్రిలిమినీర పరీక్షకు హాజరు అవుతున్నప్పుడు సూచనలను జాగ్రత్తగా పరిశీలించి వాటిని అనుసరించాలని సూచించారు. అభ్యర్థులు చేసిన తప్పులకు ఓఎంఆర్ లేదా జవాబు పత్రం/హాల్ టికెట్/ప్రశ్నపత్రం బుక్లెట్ పైన ముద్రించిన సూచనలను ఉల్లంఘించినందుకు కమిషన్ బాధ్యత వహించదు. అభ్యర్థులకు కేటాయించిన పరీక్ష హాలులో బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ల ద్వారా అభ్యర్థుల బయోమెట్రిక్ లను క్యాప్చర్ చేయడం ఉదయం 9:30 గంటలకు ప్రారంభం అవుతుంది. బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా తన బయోమెట్రిక్‌లను క్యాప్చర్ చేసే వరకు అభ్యర్థులు ఎవరు పరీక్ష హాల నుండి బయటకు వెళ్లకూడదని అభ్యర్థులకు తెలియజేయబడింది. ఎవరైనా అభ్యర్థి తన బయోమెట్రిక్‌లను ఇవ్వకపోతే అతని/ ఆమె జవాబు పత్రం మూల్యాంకనం చేయబడదు. అభ్యర్థులు క్యాలిక్యులేటర్లు, సెల్ ఫోన్లు, బ్లూటూత్, స్మార్ట్ వాచ్ అలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను, ఇతర వస్తువులను అభ్యర్థి తమ వెంట తీసుకో రాకూడదని, బూట్లు ధరించకుండా చెప్పుల్స్‌లలో రావాలని సూచించారు. అభ్యర్థులు తన వేళ్లపై బయోమెట్రిక్ రిరార్డింగ్‌కి ఆటంకం కలిగించే మెహేంది, ట్యాటూ, లేదా ఏదైనా అబ్స్ట్రాక్టివ్ మెటీరియల్ కవర్లను కలిగి ఉండకూడదని, అభ్యర్థులు వస్తువులు భద్రపరచడానికి కమిషన్ ఎలాంటి క్లాక్/స్టోరేజ్ సౌకర్యాన్ని కల్పించదని తెలిపారు. అభ్యర్థులు సౌలభ్యం కోసం సమయాన్ని అంచనా వేయడానికి ప్రతి అరగంట పూర్తయిన తర్వాత హెచ్చరిక బెల్ మోగించబడుతుంది లేదా పరీక్ష హాలు ఇన్విజలేటర్‌లను కూడా సమాయాన్ని అడిగి తెలుసుకోవచ్చు.. అభ్యర్థులకు పరీక్షకు హాజరయ్యే ముందు వారి సొంత ఆసక్తితో సూచనలను అర్థం చేసుకోవాలని సూచించారు. తద్వారా వారి అభ్యర్థిత్వం తిరస్కరణ చెల్లు బాటు కాకుండా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారులను సన్మానిస్తాం

### -పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

ప్రభాతవార్త- బాలసముద్రం:

హన్మకొండ శ్రీరస్తు బంకెట్ హాల్, రెండవ ఫ్లోర్(ఫుడ్ ఆన్ ఫైర్) నయీంనగర్‌లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్టీలకతీతంగా ఉద్యమకారులను సన్మానిస్తున్నామని జూన్ 3న హంటర్ రోడ్‌లోని డి-కన్వేన్షన్ హాల్‌లో ఉద్యమకారులను సన్మానించడం జరుగుతు ందన్నారు. ప్రొఫేసర్ కూరపాటి వెంకట్‌నారాయణ ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి ఉద్యమకారులను గుర్తిసామన్నారు. ఎవరిని నిర్లక్ష్యం చేయకుండా కమిటీ సభ్యులు ఉద్యమకారులను గుర్తిస్తుంది. ఒక వేళ పొరపాటున, తప్పిపోయిన



ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఎంటర్ చేయించాలన్నారు. తెలంగాణ ఉద్యమ పోరాటంలో కాంగ్రెస్ వెనక ఉండి ఏవిధంగా పోరాటం చేసిందో మీకు తెలుసు అలాగే యూనివర్సిటీ విద్యార్థులు తెలంగాణ కోసం ముందుండి పోరాటం చేసారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఉద్యమకారులను ఆదుకుంటామని ఏదయితే హామి ఇచ్చామో ఆ హామిని నెరవేరుస్తామని అందులో భాగంగానే జూన్ 2 నుండి తెలంగాణ ఆవిర్భా దశాబ్ది ఉత్సవాలు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో హంటర్‌రోడ్డులోని డి-కన్వేన్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యమకారులను సన్మానించుకుందాం వారిని గౌరవించుకుందాం. రాజకీయ పార్టీలకు అతీతంగా అందరిని ఆహ్వానించం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాకతీయ ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. గతంలో కాకతీయ ఉత్సవాలకు రెండు కోట్లు సరిపోవడం లేదని కొట్టాడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎవరు కూడా కాకతీయ ఉత్సవాల గురించి మాట్లాడ లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫేసర్ కూరపాటి వెంకటనారాయణ, అబుబాకర్, పుల్లరి సుధాకర్, బోడా దిన్న, రహీమున్సీసాబేగం, నారాయణరెడ్డి, దారం జనార్ధన్, జైసింగ్ రాథోడ్, సయ్యద్‌వలి ఉల్లా ఖాద్రీ, మంద వీరస్వామి, చల్లా రాంజేదప్రసాద్, గోపాల్‌రెడ్డి, రిటైర్డ్ ఎన్‌జివో, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## నిరుద్యోగ యువతకు పుస్తకాల పంపిణీ

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



ముల్కనూర్ ప్రజా గ్రంథాలయాన్ని రాష్ట్ర మేధావులు సందర్శించారు. శుక్రవారం ఉస్మానియా యూనవర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మణరావు, సిటీ లైబ్రరీ సెక్రెటరీ రవికుమార్, నల్గొండ జిల్లా గంద్రపల్లి శ్రీనివాసులు రాష్ట్రంలోని గ్రంథాలయాలను పర్యవేక్షిస్తూ ముల్కనూర్ ప్రజా గ్రంథాలయాన్ని సందర్శించారు. అనంతరం నిరుద్యోగ యువతకు బుక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యదులాపురం తిరుపతి, గ్రంథాలయం సిబ్బంది, నిరుద్యోగ యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన దళిత ఫ్రంట్ అధ్యక్షుడిగా రౌతు రమేష్ ఎన్నిక

హసన్ పర్తి ప్రభాతవార్త:



బహుజన దళిత ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడిగా హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన రౌతు రమేష్ ఎన్నికైనట్లు రాష్ట్ర కమిటీ తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన నాలుగవ మహాసభ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా వరుసగా నాలుగవసారి రౌతు రమేష్ ఎన్నికైనట్లు జాతీయ అధ్యక్షుడు కొరివి వినయ్ ప్రకటించినట్లు రాష్ట్ర కమిటీ తెలిపారు. రాష్ట్ర కమిటీలో ఉపాధ్యక్షుడిగా హసన్ పర్తి మండలంలోని దేవన్నపేట గ్రామానికి చెందిన చుంచు రాజేందర్, సభ్యులుగా బొర్రా సంపూర్ణ, మేకల అనిత, బిక్షపతి, కొమ్మల కర్ణాకర్, సురేష్, విజయ్‌లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేషన మాట్లా డుతూ.. జూన్ 3 నుండి నిర్వహించిన్న బడిబాట కార్యక్రమంలో పాల్గొ ని ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేయడంలో చురుకైన పాత్ర వహిస్తామని తెలిపారు. అదేవిధంగా తనపై నమ్మకం ఉంచి నాలుగవసారి అధ్యక్షుడిగా ఎన్నిక చేసిన జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు కొరివి వినయ్, పి.శంకర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో జర్నలిస్టు పాత్ర గుర్తించాలి

### తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన జర్నలిస్టులను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ జర్నలిసస్ట యూనియన్ సభ్యులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు ఎండి.షానూర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను ప్రపంచ నలుమూలలకు తెలిసేలా చేసింది జర్నలిస్టు మాత్రమే అని పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారస్తులు, కవులు, కళాకారులు, రచయితలు, మహిళా సంఘాలు, ఇలా ఎన్నో సబ్బండ వర్గాలు చేసిన ఉద్యమాలను చూసి నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రనకటించిందని అన్నారు. దాని వెనుక ముమ్మాటికి జర్నలిస్టుల పాత్ర ఉందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జర్నలిస్టు సంఘాలు ప్రత్యక్ష, పరోక్ష ఉద్యమాల్లో పాల్గొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారకులైన జర్నలిస్ట్‌లని గత ప్రభుత్వం మర్చిపోయిందని, మరోసారి గుర్తు చేస్తూ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మర్చిపోవద్దని తెలిపారు. ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టులను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు, ఎరువులను రైతులకు విక్రయించాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను విక్రయించాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సూచించారు. శుక్రవారం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో గల తిరుమల ఫర్టిలైజర్స్ డిపో, ఆగ్రోస్ రైతుసేవా కేంద్రం-IIలను, చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామంలో గల అన్నపూర్ణ ఏజెన్సీస్‌ను జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి తనిఖీచేశారు. ఈసందర్భంగా వివిధ కంపెనీలకు చెందిన విత్తనాలను ఆయన పరిశీలించారు. నకిలీ విత్తనాలను విక్రయించరాదని, రైతులకు విత్తనాల కొనుగోలు బిల్లులను అందించాలన్నారు. అలాగే అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి ఏరకమైన పత్తివిత్తనాలైనా దిగుబడి ఒకేరకంగా ఉంటుందని, అన్ని రకాల పత్తి వితనతనాలు మంచివే అని, సాగుపద్ధతులు, భూమిలోపల ఉన్న బలం ఆధారంగా పంట దిగుబడి ఆధారపడి ఉంటుందని, రకాలను బట్టి కాదని రైతులకు సూచించారు. అలాగే రిజిస్టర్లను తనిఖీచేసి రోజువారి విక్రయాల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. అదేవిధంగా పత్తివిత్తనాలు కొనుగోలు చేసిన రైతులతో ఫోన్‌లో తానే స్వయంగా మాట్లాడగా మద్దతు ధరకే విత్తనాలను కొనుగోలు చేసినట్లు రైతులు కలెక్టర్‌కు తెలుపడంతో సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం చిల్పూర్ మండల పరిధిలోగల ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన అభివృద్ధి పనులను కలెక్టర్



పర్యవేక్షించారు. ఈసందర్భంగా పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనుల పురోగతిలో భాగంగా తాగునీటి సంపులు, మరుగుదొడ్లు, వాటికి అమర్చిన ద్వారబంధాలు, గడియలు, వాష్‌ఏరియా ప్లాట్‌ఫాం నల్లాలను పరిశీలించి సంబంధిత సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అలాగే తరగతి గదుల్లోని ఫ్యాన్‌లు, లైట్‌లను పర్యవేక్షించి విద్యుత్‌సరఫరా వైర్‌లైన్‌లను అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా అమర్చాలన్నారు. అదేవిధంగా ఈ పనులన్నింటిలో మరింత వేగంపెంచి త్వరితగతిన పూర్తిచేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని తెలిపారు. ఈ తనిఖీలో ఆయనవెంట డీఏవో వినోద్‌కుమార్, చిల్పూర్ ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఇతర అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## -బహిరంగ ప్రదేశాల్లో దూమపానం నిషేదం

## -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

పొగాకు రహిత జిల్లాగా మహబూబాబాద్‌ను తీర్చిదిద్దాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. శుక్రవారం పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులను తీసుకోవడం చాలామందికి అలవాటుగా మారిందని వీటి వల్ల అనేక దుష్ప్రభావాలు ఉన్నాయన్నారు. దూమపానం శరీరంలోని అవయవాలపై ప్రభావం చూపుతూ క్రమక్రమంగా మనిషి మరణించే స్థాయికి చేరుకుంటాడన్నారు. యువతలో దూమపానం ప్రబలంగా ఉందని వాటి వినియోగాన్ని నిషేదించాలన్నారు. సిగరెట్ అండ్ ఆధార్ టోబాకో ప్రొడక్ట్స్ యాక్ట్ 2003ప్రకారం ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని, సెక్షన్ 4 ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో దూమపాన నిషేదం, సెక్షన్ 6 ప్రకారం విద్యా సంస్థకు 100గజాల లోపు అమ్మకాలు నిషేదిస్తూ, 18సంవత్సరాల లోపు వారికి అమ్మడం నిషేదం, సెక్షన్ 7 ప్రకారం చట్ట



బద్దమైన చిత్ర హెచ్చరికలు లేకుండా పొగాకు ఉత్పత్తులు అమ్మరాదని తెలిపారు. త్వరలో పోలీస్‌శాఖ వారి సమన్వయంతో జిల్లాలో దాడులు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుదీర్‌రెడ్డి, జిల్లా డిప్యూటి మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ హెడ్యుకేటర్‌లు మహేందర్‌రెడ్డి, కేవి రాజు, గీత, సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, డిపిహెచ్‌ఎన్‌వో కావేటి మంగమ్మ, ఆఫీస్ సూపరింటెండెంట్ రవికుమార్, షహిముద్దిన్, లింగారెడ్డి, నీలిమశ్వేత, అశోక్, డిపిఓ రుక్మొద్దిన్, డిడిఎం సౌమిత్, డిఏఓ వసంత, రాజకుమార్, సావిత్రి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనండి

## - వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

*వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :*

పదవీవిరమణ అనంతరం పోలీస్ అధికారులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విరమణ చేసిన పోలీస్ అదికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి శుక్రవారం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పదవీవిరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని, పదవీ విరమణ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఎస్. ఐ మునిరూల్లా, ఏ. ఎస్. ఐలు సమ్మలాల్, శ్యామ్ సుందర్, సమ్మయ్య, హెడ్ కానిస్టేబుల్ యాకుబ్ రెడ్డిలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేయడంమై కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతియుతమైన వాతావరణం కల్పించడంలో వీరు ప్రధాన కారుకులని, నేటి తరం పోలీసులకు వీరు స్పూర్తిగా నిలుస్తారని, నేటి తరం



పోలీసులకు వీరు స్పూర్తిగా నిలుస్తారని. ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని, పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్య పరి రక్షణకై నిరంతరం వ్యాయామం, యోగ సాధన చేయాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐ.పి ఎస్ శుభం నాగ్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్, ఏసీపి అనంతరయ్య, ఆర్.ఐలు శ్రీధర్, స్పర్జన్‌రాజ్, చంద్రశేఖర్, ఆర్.ఎస్.ఐ శ్రవణ్ కుమార్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్‌కుమార్‌తో పాటు పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్లను తనిఖీ చేసిన అధికారులు

*నడికూడ,ప్రభాతవార్త:*

నడికూడ మండలంలో ఫర్టిలైజర్ షాపులలో అధికారులు తనిఖీలు నిర్వహించారు.నడికూడ ఎమ్మార్వో నాగరాజు,పరకాల వ్యవసాయ అధికారి శ్రీనివాస్,సీఐ రవిరాజులు నడికూడ మండలంలో తనిఖీలు చేశారు.రిజిస్టర్‌లను పరిశీలించారు.అధిక ధరలకు విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు.డీలర్లు తప్పనిసరిగా రిజిస్టర్ మెయింటన్ చేయాలని స్టాక్ బోర్టు అందరికి కనపడేలా ఏర్పాటు చేయాలని డీలర్లకు సూచించారు.



# అమ్మ ఆదర్శపాఠశాల, వైకుంఠధామం పనుల పరిశీలన

## -జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని మోడ్రన్ వైకుంఠ ధామాన్ని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈసంద ర్భంగా వైకుంఠ ధామంలో జరిగే పనులను వేగవంతం చేయాలని ఆదే శించారు. స్నానపు గదులు, మరుగు దొడ్లను పకడ్బందీగా నిర్మించాలని సూచించారు. రోడ్డు మార్గం పనులు, గేట్‌వంటివి పటిష్టంగా ఉండాలని, మొక్కలను నాటాలని, వాటికి సంబంధించి సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం నర్మెట మండలంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను పర్యవేక్షించారు. ఈసందర్భంగా పాఠశాలల్లో నిర్వహిస్తున్న అభివృద్ధి పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లో అమర్చే ఫ్యాన్‌లను తనిఖీచేసి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరీగోడ తదితర మౌళిక వసతుల పనులపై ఆరాతీశారు. నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ బడులు ఆధునికతను సంతరించుకొని విద్యాబోధనకు అనుకూలంగా మారు తున్నాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నర్మెట మండలం లోని శివశంకర్ ఎరువుల దుకాణాన్ని సందర్శించి తనిఖీచేశారు. ఈసంద ర్భంగా విత్తనాలు, ఎరువుల వివరాలు రైతుల కొనుగోళ్లకు సంబంధించిన రిజిస్టర్‌లను పరిశీలించి తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతీరోజు విత్తనాలు, ఎరువుల విక్రయాల స్టాక్‌బోర్డు కనపడేలా షాపులో పెట్టాలని యజమానులను ఆదేశించారు.

# అవతరణ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం నుండి అన్ని శాఖల జిల్లా అధికారులు, తహాసిల్దారులు, ఎంపీడివోలు, ఎంపిఓలతో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహణ ఏర్పాట్లుపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ రెండో తేదిన ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని ఆయన సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను శనివారం వరకు విద్యుత్ దీపాలతో అందంగా ఆలంకరించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపాన్ని అందంగా ముస్తాబు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పండుగ వాతావరణంలో ఈ విశిష్టమైన రోజును ఎంతో ఘనంగా జరుపుకోవాలని ఎలాంటి, నిర్లక్ష్యం ఏమరపాటుకు తావులేకుండా వేడుకను ఘనంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు గ్రామపంచాయితీ లలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని ఆయన సూచించారు. ఐడిఓసి కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఐడిఓసి కార్యాలయానికి ఉదయం 8:30 గంటల వరకు చేరుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి మినహాయింపు లేదని అందరూ విధిగా హాజరుకావాలని అన్నారు. జిల్లా అంతటా వేడుక పండుగ వాతావరణంలో జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాలను తనిఖీ చేసిన ఎస్ఐ

*భూపాలపల్లి, మే31, ప్రభాతవార్త*

భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అటవీ గ్రామాలలో ఉన్న వివిధ విత్తనాల షాపులను సీఐ నరేష్‌కుమార్ ఆదేశాల మేరకు ఎస్ఐ ప్రసాద్ తనిఖీ చేసి నకిలీ విత్తనాలు, మందులు విక్రయించరాదని అన్నారు. ఒక వేళ విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని వెల్లడించారు. విత్తనాలు, పురుగు మందులు అమ్మే యజమానులు తప్పనిస రిగా రైతులకు రసీదు ఇవ్వాలని, నకిలీ పురుగు మందులు, విత్తనాలు అమ్మినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు